VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 199 | విజయవాడ 25—11—1977 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

705249

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్ల ద్వారా	పోస్టు ద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

అర్జెంటైనాలో భూకంపం

బ్యూనోస్ ఎయిర్స్, నవంబరు 24

పశ్చిమ అర్జెంటైనాలోని శాన్ జువాన్ రాష్ట్రంలో సంభవించిన భూకంపంలో 70 మంది చనిపోయారు. 254 మంది గాయపడ్డారు.

చిలీ, ఉరుగ్వే, బ్రెజిల్‌లలో కూడా భూమి 90 సెకండ్లపాటు కంపించింది.

మృత్యుభూమిగా మారిన దివిసీమ — భావదేవర పల్లిలో మృతి కళేబరాలు

తుపాను బాధితుల ఆదుకొనేందుకు పెద్దఎత్తున కేంద్ర సహాయం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ చంద్రప్పన్ డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 24

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విపత్తు గనుక ప్రకృతి వైపరీత్యం బాధితులు ప్రణాళికేతర కేటాయింపులద్వారా కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున సాయంఅందించాలని కమ్యూనిస్టుపక్షసభ్యులు శ్రీ సి. కె. చంద్రప్పన్ నేడు లోక్‌సభలో విజ్ఞప్తి చేశారు.

దక్షిణాది రాష్ట్రాలలో తుపానుతీవ్రతపై సభలో జరిగిన మూడు గంటల చర్చను ఆయన ప్రారంభించారు.

ప్రణాళికేతర కేటాయింపుల కోసం శ్రీ చంద్రప్పన్ పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వ వైఖరిమాత్రం సాయపడేదిగా కనిపించలేదు. ఇప్పుడు అక్కడ జరుగుతున్నదేదో ఎరిపోతుందన్న ధోరణి ఉన్నట్టనిపించింది.

చంద్రప్పన్ విజ్ఞప్తిని లోక్‌సభలో అన్ని పక్షాలూ బలపరిచాయి. కానీ ప్రభుత్వం మాత్రం అదే వైఖరిలో ఉంది.

తుపాను బాధిత ప్రాంతాల్లో భారీ ఎత్తున సహాయ కార్యక్రమాలు తక్షణం సాగించాలనీ బాధితుల పునరావాసానికి దీర్ఘకాలిక కార్యక్రమం చేపట్టాలని కోరుతూ చంద్రప్పన్ ఒక తీర్మానం ప్రతిపాదించారు.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో ప్రజల యథాతథనల గాథలను ఆయన వినిపించారు. ఇది జాతీయ విపత్తు. యావద్భారత దేశం ఆదుకోవాలి. సాయం కోసం దేశమంతటికీ లోక్‌సభ విజ్ఞప్తి చేయాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రతినిధి వర్గాన్ని పంపాలి అని ఆయన సూచించారు.

బాధితులకు రేషన్, వస్త్రాలు ఉచితంగా అందించాలి. కూలిపోయిన గృహాల నిర్మాణానికీ, వ్యవసాయంప్రారంభించడానికి రుణాలివ్వాలి. విద్యార్థులకు పుస్తకాలు, యితర వస్తువులు అందజేయాలి. సముద్రపు కోతను నిరోధించడానికీ, ఇలాంటి ఉపద్రవాలనుండి ప్రజలను రక్షించడానికి చుక్కలు తీసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యం

సకాలంలో ప్రజలను హెచ్చరించటంలోనూ, రక్షణచర్యలు తీసుకోవడములోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విఫలమయిందని చంద్రప్పన్ విమర్శించారు.

తుపాను ప్రారంభమయినపుడు హైదరాబాద్‌లో సైన్యం సిద్ధంగానే ఉంది.

అయినా ఆ ప్రాంతాలకు సైన్యాన్ని రావించలేదు. ఈ వైఫల్యానికి కారణమెవరో చెప్పాలి. ఈ నేరపూరితమైనచర్యకు బాధ్యులను శిక్షించాలి. సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే అనేక మరణాలు నివారించబడేవి.

సేకరించిన శవాలు సంఖ్యనే, మృతుల సంఖ్యగా చెప్తున్నారు. శిథిలాల కింద, సందులూ బండ అయిన ప్రాంతాల్లోనూ మరెంతో మంది మరణించి ఉంటారు. జరిగింది తలుచుకుంటే వళ్ళు గగుర్పొడుస్తున్నది. ఈ ప్రాంతాలన్నీ నిరంతరం తుపానుల గురయే ప్రమాదం గలవే. కాని ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం తగినచర్యలు తీసుకోలేదు. తుపాను గురించి ముందుగానే హెచ్చరించదగినంతగా శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందాయి. కానీ వాటిని ఉపయోగించుకోలేదు?

చైనాలో గత ఏడాది భూకంపం గురించి చాల ముందుగానే ప్రభుత్వం హెచ్చరించింది. ఇప్పు డదరి అరెదరూ అరుబయట సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ప్రజలకు తెలిపింది.

ముంచుకొస్తున్న తుపాను గురించి రేడియోలో ప్రకటించి, సముద్రంలో నౌకలు, పడవలపై ప్రమాద సూచనగా జెండాలు కట్టినంత మాత్రాన సరిపోదు. హఠాత్తుగా విరుచుకుపడే ఇలాంటి ప్రమాదాల గురించి హెచ్చరించే యంత్రాంగం ఉండాలి.

శవాల దుర్గంధానికి దూరంగా తల దాచుకోవడానికి ప్రజలు గ్రామాలు వదిలి తరలిపోతున్నారు. కలరా మహమ్మారి ముప్పు తీవ్రస్థితికి చేరింది.

ముఖ్యమంత్రుల సభ

ఒకనాడు తాష్కెంట్‌లో భూకంపం వచ్చి విధ్వంసం జరిగినపుడు సోవియట్ యూనియన్ పునర్నిర్మాణం సాగించిన తీరులో ఇక్కడ తుపానుబాధిత రాష్ట్రాలకు సాయం అందించేందుకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పరచాలి.

వ్యవసాయదార్ల రుణాలు రద్దు చేయాలి. విద్యార్థులకు పుస్తకాలు ఇతర అవసరాలు తీర్చాలి.

పైనాన్స్ కమిషన్ సిఫార్సులను చూసి ప్రభుత్వం వెనకంజ వేయరాదు. పార్లమెంటు సభ్యుల బృందం ఆ ప్రాంతాలను దర్శించి దుఃఖితులను ఓదార్చాలి.

శ్రీ రాజేశ్వరరావు ఆగమనం

విజయవాడ, నవంబరు 24

వెనుతుపాన్ బీభత్సానికి గురైనప్రాంతాలలో పర్యటించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు నేడిక్కడకు వచ్చారు.

శ్రీ రాజేశ్వరరావుతోబాటు ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ కూడా ఇక్కడకు చేరుకున్నారు.

ఈరోజు ఉదయం ఢిల్లీ నుండి హైద్రాబాద్ చేరుకుని అక్కడ నుండి నేరుగా శ్రీ రాజేశ్వరరావు ఇక్కడికు వచ్చారు. సాయంత్రం బయలుదేరి ఎల్లపల్లి వెళ్ళారు. రేపు, ఎల్లుండి దివి, బందరు తాలూకాల్లో పర్యటిస్తారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రయాణించినవిమానంలానే లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. మురహరి కూడా వచ్చారు.

కారులో రాష్ట్రపతి పర్యటన

విజయవాడ, నవంబరు 24

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విజయనగరంజిల్లా కాపులు అవగిడ్డ వెళ్ళి తుపాన్ బాధితులను పరామర్శించారు

అవనిగడ్డనుండి బందరు వెళ్ళారు. హెలికాప్టర్‌లో ఏర్పాటుచేయవలసిన కార్యక్రమాన్ని రద్దు చేసి కారులో వెళ్ళారు.

ముమ్మర సహాయ కార్యక్రమాలకు సమన్వయపూర్వక సత్వర చర్యలు

రాష్ట్రప్రభుత్వానికి రాష్ట్రపతిసలహా: అవసరమైతే సహాయ కార్యక్రమాల అమలుకు కేంద్రం జోక్యం చేసుకుంటుందనివెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 24

దివి సీమలో సహాయ కార్యక్రమాల అమలు తీరును కేంద్రం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వుంటుందని, సహాయ కార్యక్రమాలు సంతృప్తికరంగా లేనట్లు భావించినట్లయితే కేంద్రం రంగంలో ప్రవేశించగలదని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు

తుపానుకు గురైన ప్రాంతాలలో పర్యటించిన అనంతరం శ్రీ రెడ్డి హైద్రాబాద్‌కు బయలుదెరుతూ గన్నవరం విమానాశ్రయంలో వార్తాసేవ విలేకరులతో మాట్లాడారు.

ఉప్పెనకు గురైన కొన్ని గ్రామాలకు ఇంతవరకు ఎవరూ వెళ్ళలేదని నాకు తెలియవచ్చిందని ఆయన అన్నారు.

అధికార్లు ప్రజలను అందచేస్తున్న సహాయం బాధితులకు ఎంతవరకుఅందుతున్నదన్న విషయాన్ని రెండు మూడు రోజుల పాటు వేచి చూద్దాం అని అన్నారు.

కేంద్రం ఈ విషయంలో తనకు పట్టిపట్టనట్లు వూరుకోదని, సహాయ కార్యక్రమాల అమలు సక్రమంగా లేకపోతే కేంద్రం రంగంలో ప్రవేశించగలదని అన్నారు అవసరమైతే ప్రధాని రాష్ట్రంలో పర్యటించగలరని చెప్పారు.

ఆహారం, దుస్తులు, డాక్టర్ల సమస్యకాదని, సహాయం సక్రమంగా ప్రజలకు అందుతున్నదా లేదా అన్నదే సమస్య అని అన్నారు.

అంటువ్యాధులు రాకుండా చూడటం ప్రధాన సమస్య అని అన్నారు.

రాష్ట్రప్రభుత్వానికి సూచన

దివిసీమలో మృత దేహాలను రెండు రోజులలో తొలగించాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని నేడు కోరారు.

అవనిగడ్డలో తుపాన్ బాధితులను పరామర్శించిన అనంతరం అక్కడ జరుగుతున్న సహాయ కార్యక్రమాల గూర్చి తెలుసుకున్నారు. మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు యింటివద్ద ముఖ్యమంత్రితో చర్చించారు.

అంటువ్యాధులు ప్రబలకుండా ఇనాక్యులేషన్‌ను అన్నిగ్రామాలలో రేపటిసాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆయన కోరారు

ప్రతి గ్రామానికి డాక్టర్లను పంపించాలని

(మిగతా 5 వ పేజీలో)

హైదరాబాద్ రాక

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి నేటి సాయంత్రం హైదరాబాద్ చేరారు రాజ్‌భవన్‌లో ఎత్రికా విలేకరులతో మాట్లాడుతూ సహాయ కార్యక్రమాలపట్ల సంతృప్తిని ప్రకటించారు

రాష్ట్రంలో పర్యటించవలసిందిగా ప్రధాని శ్రీ మొరార్జీని కోరగలనన్నారు

మద్రాస్ పర్యటన ముగిసిన తర్వాత ఢిల్లీ వెళ్ళేటపుడు 25 వ తేదీన హైదరాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సహాయ కార్యక్రమాల సమీక్ష సందర్శిస్తానని, దాన్ని కేంద్రానికి అందజేస్తానని అన్నారు.

కొన్ని తాలూకాల్లోని తీవ్ర పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోగలదు. దీనికి కేంద్ర ప్రభుత్వసాయం ఉండబోదు.

అవనిగడ్డ, బందరు ప్రాంతాల్లో అంటువ్యాధుల నిరోధానికి గట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు

సహాయక చర్యలు తనకు సంతోషాన్ని కలిగించినప్పటికీ వ్యాధి నిరోధం, ఆహారం వారికి తక్షణం కల్పించాలన్నారు.

తిండి గింజలకు రాష్ట్రంలో సమస్య ఉండదు కాని, రెండవ ఎంటరు రైతులను ప్రోత్సహించాలన్నారు.

తుపాను బాధితుల సహాయార్థం వెనువెంటనే దుస్తులు వగైరా సేకరణ

పార్టీశాఖలు, ప్రజాసంఘాలకు శ్రీ తమ్మారెడ్డి పిలుపు

విజయవాడ, నవంబరు 24

తుపాను బాధితుల సహాయార్థం అన్నిజిల్లాల్లో, అన్ని స్థాయిల్లోని పార్టీ కమిటీలు, రైతు, మహిళా, యువజన,విద్యార్థి సమాఖ్యల కార్యకర్తలు పూర్తి స్థాయిలో కదిలి ఇంటింటికీ వెళ్ళి దుస్తులు, ధాన్యం, నగదు, మందులు తదితర జీవితావసర వస్తుపులు సేకరించి పంపాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడు పిలుపు నిచ్చారు.

ఈ విపత్కర తరుణంలో బాధితుల లోనైన ప్రజల్ని ఆదుకోవడం ప్రతిపౌరుని కర్తవ్యం. ఎవరికి ఏ రూపేణా సాధ్యమైతే ఆ రూపేణా సహాయాన్ని అందించి ఆదుకోవాలి.

ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. విరాళాలను వసూలు చేస్తున్నారు. వెనువెంటనే అన్ని ప్రాంతాల్లో జీవితావసర వస్తువుల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా ప్రారంభించాలి. అలా వసూలు చేసిన వస్తువులను ఎప్పటికప్పుడు "జనరల్ మేనేజరు, విశాలాంధ్ర దినపత్రిక, మాచవరం పోస్టు, విజయవాడ — 520004" చిరునామాకు పంపించవలసిందిగా ఆయన కోరారు.

యువజన, విద్యార్థి సమాఖ్యల విజ్ఞప్తి

రాష్ట్రంలోని యువజన, విద్యార్థి సమాఖ్యల కార్యకర్తలు, సభ్యులందరూ వెనువెంటనే దుస్తులు, బియ్యం సేకరించి "జనరల్ మేనేజరు, విశాలాంధ్ర, విజయవాడ4" చిరునామాకుపంపవలసిందిగారాష్ట్రయువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి, విద్యార్థి ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ శ్రీనివాసులనాయుడు కోరుతున్నారు.

సహాయాన్ని కోరుతూ ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్యకు అంతర్జాతీయ విద్యార్థి యూనియన్‌కు అఖిలభారత యువజన సమాఖ్య నేడు తంతిపంపింది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ రాక నేడే

విజయవాడ, నవంబరు 24

ఆంధ్రప్రదేశ్‌లో తుపానుకు గురైన ప్రాంతాలలో పర్యటించేందుకు రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ రేపు ఉదయం 10 గంటల 10 నిమిషాలకు గన్నవరం చేరుకుంటారు

రేపు ఉదయం 10-30 గంటల నుండి 12-30 గంటల వరకు, సాయంత్రం 3-30 గంటల నుండి గం 4-25 నిమిషాల వరకు ఆయన తుపానుకు గురైన ప్రాంతాలను విమానం నుండి వీక్షిస్తారు.

మృత దేహాల తొలగింపుకు సైన్యం నిరాకరణ

విజయవాడ, నవంబరు 24

తుపాను బీభత్సానికి గురైన ప్రాంతాలలో మృతదేహాల తొలగింపుకు సైన్యం నిరాకరించిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ పత్రికలవారికి తెలియచేశారు.

ఈ మేరకు తనకు లిఖిత పూర్వకంగా తెలియచేయబడిందని ఆయన చెప్పారు.

మృతదేహాల తొలగింపులో సైనికసహాయాన్ని స్వీకరించలేదన్న విమర్శను ఒక విలేకరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన సై విషయం చెప్పారు.

మృతదేహాల తొలగింపు మినహా ఇతర సహాయ కార్యక్రమ లన్నిటిని నిర్వహించేందుకు సైన్యంసంసిద్ధత వ్యక్తం చేసిందని శ్రీ వెంగళరావు తెలిపారు.

విరాళాలకై సినీ తారల యాత్ర

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 24

రాష్ట్రంలోని తుపాను బాధితులకు సహాయ నిధిని సేకరించేందుకు "సినీతారల యాత్ర పుణ్యమందార్లా తుపానుకు గురికాని ప్రాంతాలలో పర్యటించనున్నట్లు ప్రముఖ చలనచిత్ర నటులు శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, యన్. టి. రామారావు నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ రామకృష్ణా సినీస్టూడియోస్‌లో అత్యవసరంగా ఏర్పాటుచేసినపత్రికాగోష్ఠిలో వారుభయులు పైప్రకటన చేస్తూ తుపాను బాధితుల సహాయకార్యక్రమం అవశ్యకతను గుర్తించిన కళాకారులందరూ మాతో సహకరిస్తారని తెలిపారు.

సమస్య తీవ్రతను అర్థం చేసుకోగల 'సంస్కారం'గల కళాకారులు, సినిమా పరిశ్రమలోని వివిధశాఖలలో పనిచేస్తున్న కళాకారులు, ఇతర వ్యక్తులు, సంస్థలు తమకు తామే ముందుకువచ్చి మాకుసహకరించాలని పత్రికల ద్వారా కోరుతున్నామని వారు తెలిపారు.

డిసెంబరు 15,16 తేదీలలో ప్రారంభించి వరుసగా 12 సాంస్కృతిక ప్రదర్శనలకు లగ్గుండా కనీసం 15 రోజులపాటు తమ జైత్రయాత్రను నిర్వహించనున్నామని చెప్పారు.

గుంటూరుజిల్లాలో సహాయ చర్యలకు సైన్యం రావింపు

జిల్లా కలెక్టర్ శ్రీ కమలనాథన్ వెల్లడి

గుంటూరు, నవంబరు 24

గుంటూరుజిల్లాలో తుపాను బీభత్సానికి గురయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణలో పౌర అధికారులకు సహాయ పడేందుకు సైన్యం రావించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీ కమలనాథన్ గత రాత్రి యిక్కడ ఎత్రికల వారికి తెలియ చేశారు.

గుంటూరు, బాపట్ల, పొన్నూరు,రేపల్లె మధ్య సైన్యం ఐదుటికే వైర్‌లెస్ సంబంధాలను నెలకొల్పిందని ఆయన చెప్పారు.

బాపట్ల, రేపల్లె తాలూకాలలో యింకా సీటీలో మునిగి వున్న 29 గ్రామాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణకు సైనిక బోట్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

వందలాది చెట్లు, విద్యుత్, టెలిఫోన్ స్తంభాలు కూలిపోవడంతో రేపల్లె, బాపట్ల పట్టణాలలోకి ప్రవేశించడానికి సాధ్యం కాలేదని, అయితే యిప్పుడు యీ పరిస్థితిని తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లాలో మొత్తం మృతుల సంఖ్య 1042 కు పెరిగిందని, బాపట్ల తాలూకాలో 487 మంది, గుంటూరు పట్టణంలో 274 మంది, పొన్నూరు, ఆ పరిసరాలలో

(మిగతా 5 వ పేజీలో)

ఎన్. జి. ఓ.లచే ఒక రోజు వేతనం

హైద్రాబాద్, నవంబరు 24

ముఖ్యమంత్రి తుపాను బాధిత సహాయ నిధికి ఒక రోజు వేతనం యివ్వాల్సిందిగా ఎన్ జి ఓలను కోరాలని రాష్ట్ర ఎన్ జి ఓ. అసోసియేషన్ నిర్ణయించింది రేపటిదినం జరగనున్న సర్వసభ్య సమావేశంలో ఈ విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాన్ని మార్చి పై నిర్ణయం తీసుకున్నది

అందుచేత ఒక రోజు వేతనాన్ని యిచ్చి తుపాను బాధితుల పునరావాసానికి సహాయపడాలని ఎన్.జి.ఓలను అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విరాళం

ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక రోజు వేతనం విరాళంగా యివ్వాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అసోసియేషన్ నిర్ణయించింది.

చెరువులు, కాల్వల గండ్లు తక్షణం పూడ్చడానికి తాత్కాలిక చర్యలు

హైదరాబాద్, నవంబరు 24

తుపాను, వరదల్లో రాష్ట్రంలో నీటి పారుదల కాల్వలు ఎడిన గండ్లను పూడ్చడానికి తక్షణం "తాత్కాలిక సహాయక చర్యలను రీతిలో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందింగ్ ఇంజనీయర్లను కోరింది

ప్రభుత్వ అదేశాలకోసం ఎదురు చూడకుండా వెంటనే నీటిపారుదల కాల్వలు ఎడిన గండ్లను కంకట్టలు వేయవలసిందిగా ఇంజనీర్లను కోరినట్లు మధ్యలంకా నీటిపారుదల శాఖమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు నిన్న దుందుంచిలిపట్టణ పత్రికల వారికి చెప్పారు వివాఖపట్నంలో వరదకు గురయిన ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తున్నారు.

కృష్ణాడెల్టాలో రెండవ పంటకు ఎంత అవసరమైతే అంతనీరు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని, గోదావరి డెల్టాలో రోటేషన్ పద్ధతిలోనే రెండవ పంటకు అదనంగా 75 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని నిర్ణయించామని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

తుపాను బాధితులకు ఒక రోజు వేతనం

రాష్ట్రంలోని కార్మికవర్గానికి ఎ. పి. టి. యు. సి. పిలుపు : సి. డి. ఎస్. మొత్తం వెనువెంటనే చెల్లింపుకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 24

ఒక పెద్ద రోజున పనిచేసి తద్వారా సంపాదించిన మొత్తాన్ని నెలవు రోజున పని చేయటం సాధ్యంకాని చోట్ల ఒక రోజు వేతనాన్ని తుపాను బాధితుల నిధికి విరాళంగా అందజేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నేడు రాష్ట్రంలోని కార్మిక వర్గానికి పిలుపిచ్చింది.

ఎ. పి. టి. యు. సి. కార్యదర్శి, శాసన మండలి సభ్యులు అయిన శ్రీ కె. యస్. మహేంద్ర పత్రికలకు విడుదలచేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు.

తుపాను, ఉప్పెనవల్ల అధిక సంఖ్యలో ప్రజలు మరణించారు. పశునష్టం, పంటనష్టం లెక్కింపులేనంగా జరిగింది. అనేక వేల మంది ప్రజలు చనిపోయారు. లక్షలాదిమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

వస్తువులు సంబంధించిన వాస్తవ అంచనాలను చేసేందుకు మరికొన్ని రోజుల పట్టవచ్చు. పెద్దదిగా నష్టపోయిన ప్రాంతాలలో పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలను ప్రారంభించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుఅభ్యర్థిస్తున్నది, అంటు వ్యాధులు ప్రబలకుండా మృతదేహాలను తొలగించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నది,

ఒక రెండు రోజుల పనిచేసి తద్వారా

(మిగతా 5 వ పేజీలో)

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విరాళం

ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక రోజు వేతనం విరాళంగా యివ్వాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అసోసియేషన్ నిర్ణయించింది.

పంటలు, ఆస్తులకు రు. 1000 కోట్లమేరకు నష్టం : అధికార వర్గాల అందోళన

హైదరాబాద్, నవంబరు 24

ఈ శతాబ్దంలోనే కనీ వినీ ఎరుగనంతగా ఆంధ్రప్రదేశ్‌లో ధన, ప్రాణాలను హరించిన తుఫాను తుపాను ఇంత ప్రళయం సృష్టించిన ఘోర కలిపట్ల అంతర్జాతీయంగా సానుభూతి వ్యక్తమవుతోంది. సహాయానికి వాగ్దానాలు అందుతున్నాయి.

ఈ ప్రకృతి వైపరీత్యంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 7,804 కి చేరిందని నేడు హైదరాబాద్‌లో అధికారికంగా తెలిపారు.

ఇందులోకృష్ణాజిల్లాలోనే 6707మృతులు పట్టణాలు, ఇంకా 3 వేల మంది జాడ తెలియటం లేదని తెలిపారు. గుంటూరుజిల్లాలో 1043 మంది, ప్రకాశంజిల్లాలో 29మంది మరణించారు. మిగతా 25 మంది యితర జిల్లాలలో మరణించారు.

గృహాలు కోల్పోయిన వారి సంఖ్య కొన్ని లక్షల్లో వుంటుందని ఆత్రి నష్టం ఇంకా లెక్కించ లేదువలని వుంటుందని, ఇది ఉజ్జాయింపుగా రు. 5 కోట్లకు పైగా వుంటుందని అధికారులు తెలిపారు. పిడ్యుత్ శక్తి కమ్యూనికేషన్‌లకు రు. 5 కోట్లకు పైగా, పంటలు, ఇళ్ళు, భవనాలు వగైరా రూపంలో నష్టం మరో 500 నుండి వెయ్యి కోట్లు వుంటుందని చెల్లడించారు.

మొత్తం నష్టం చాలా భయంకరంగా వుంటుందని అధికారులు చెప్తున్నారని అధికారులు చెప్పారు.

విశాలాంధ్ర

1977 నవంబరు 25 శుక్రవారం

చనిపోగా మిగిలినవారినైనా బ్రతికించండి!

చనిపోయినవారు పదివేలు కావచ్చు పదిహేనువేలు కావచ్చు. ఈఅంకె ఇంకెన్నివేలకు పెరిగినా ఎవ్వరూ నివ్వరపడ నక్కరలేదు. గుండె రాయిచేసుకొని అందుకు సంసిద్ధం కావలసిందే.

కాని తుపాను బీభత్సానికి, ఉప్పెన జలప్రళయానికి గురి అయిన ప్రాంతాలలో చనిపోగా మిగిలినవారు, ప్రాణాలు అర చేత బట్టుకొనియింకా బ్రతికిఉన్నవారు, త్రాగడానికి గ్రుక్కెడు మంచినీరులేక, నాల్గురోజులుగా గుప్పెడు మెతుకులులేక, శవాల గుట్టలను దాటుకుంటూ నడిచివస్తున్నవారు, కలరా వంటి అంటువ్యాధుల ప్రమాదంలో పడినవారు, వీరుకూడామృత్యు వాత పడిపోకుండా రక్షించుకోలేమా? రాష్ట్రప్రజలు, ప్రభుత్వమూ, ఒక్క మనరాష్ట్రప్రజలూ, ప్రభుత్వమేకాదు భారత ప్రజలందరూ భారతప్రభుత్వమూ, ఆలోచించవలసిన విషయం. ఆలోచించడంకాదు అందుకువలసిన ప్రయత్నమంతా ఒకరోజు ఆలస్యం లేకుండా, ఒకగంటఆలస్యంకాకుండా చేయవలసినపని.

రాష్ట్రపతి సంజీవరెడ్డివచ్చారు, ప్రధానిమురార్జీదేశాయ్ బయలుదేరి రావచ్చు. రాకపోవచ్చు. ఎవరు వచ్చారు? ఎవరు రాలేదు? అన్నదికూడా నేడు ముఖ్యమైనదికాదు. మూడు రోజులైనా, నాల్గు రోజులైనా యీ మహా విపత్తుకు గురైన దివిసీమ గ్రామాలకు, బందరు బాపట్ల, రేపల్లె తదితర సముద్ర తీర ప్రాంతాలకు, మారుమూల గ్రామాలకు - ఇంకా గ్రామా లెక్కడ మిగిలాయి? - అక్కడ బ్రతికిఉన్నవారిని అక్కడనుండి తరలించేందుకు - రక్షించేందుకు తగు సన్నాహాలు జరుగు తున్నవా? వారి ప్రాణాలురక్షించడానికి హుటాహుటినవలసిన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నవా? అదే ఇంకాలేదు.

అక్కడి కక్కడవున్న ప్రభుత్వ యంత్రాంగం ఇంత మహోపద్రవ పరిస్థితుల నెదుర్కొనడానికి, ఇటువంటి అసాధా రణ పరిస్థితులను చక్కబెట్టడానికిసరిపోదనిఎవరికైనా తోస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి తోచదా? తోచ వద్దా? అదే నేడు అందరినీ కలచివేస్తున్న సమస్య.

జలప్రళయానికి గురైన ప్రాంతాలతో ఇంకా రోడ్డు సంబంధాలులేవు అవసరమైతేవరదనీటిలోఉపయోగించగల్గేదిన్న మరబోట్లు, రబ్బరుబోట్లు, ఇంకామరికొన్ని పడులహెలికాప్టర్లు, ఇంకా మరికొన్ని వైర్‌లెస్ సంచారకేంద్రాలు, ఇంకా అనేక అంబులెన్సులు, బుల్‌డోజర్లు ఇంకాపెద్దసంఖ్యలో వైద్యదళాలు, మానవ,జంతు కళేబరాలను తొలగించి, పూడ్చి లేదా దహనం చేసేయాంత్రిక సౌకర్యాలు, ఇవన్నీ యుద్ధ ప్రాతిపదికపై సమీకరించవలసిన అవసరం లేదా?

సైన్యంవచ్చి ఏమిచేస్తుంది? అన్న కుశంకా లేవదీస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒక ప్రకటన చేశారు. ఇది పూర్తిగా హాస్యాస్పదం, అనాలోచితం సైన్యం సహాయం అంటే సైనిక భటులేకాదు గదా! సైన్యావసికగల సకలసాధనసంపత్తిని సముద్ర తీరప్రాంతాలకు ఈపాటికి తరలించి ఉంటే, అవగడ్డలో బందరులో, బాపట్లలో, రేపల్లెలో ఈపాటికి వందలు వేలుగా వచ్చిబడుతున్న శరణార్థులకు ఇంత నిలువనీడ కల్పించడానికి సైనిక గుడారాలను ఏర్పరచకల్గిఉండేవారు కాదా! సైనిక బుల్‌డోజర్లతో ఇతర భారీ ట్రక్కులతో జంతుకళేబరాలను పూడ్చి పెట్టే ప్రయత్నం ప్రారంభమై ఉండేది కాదా! మానవ కళేబరాలను ఎక్కడికక్కడ దహనం చేసి వేయడానికి ఆధునిక పద్ధతులను వినియోగించడం జరిగేది కాదా? జంతు, మానవ కళేబరాలను తొలగించడానికి స్థానికంగాకూలీలు ఎక్కడ లభ్య మవుతారు? ఉప్పెనలో ఈ తీరప్రాంతాల గ్రామాల వ్యవ సాయ కార్మికులు, పైనుంచి వలన వచ్చిన వ్యవసాయ కార్మి కులు అత్యధికులు నశించిపోయిన సంగతి రాష్ట్రపతి పైతం గుర్తించిన విషయం రాష్ట్రప్రభుత్వానికి మాత్రం తెలియదా?

ఈనాటికి తగినంత మంచిపిటి సరఫరా లేదు మందుల సరఫరా లేదు. అప్పుడే కలరా వ్యాపించింది. నాగాయలంక, అరిపురం, కోమారు, జయపురంలో చావులుప్రారంభమైనాయి ఇంకెన్ని చోట్ల యీ కలరా విజృంభించిందో తెలియదు. ముందు కలరావ్యాధినిరోధించడానికి, సెలైను మొ॥యివ్వడానికి ఈసరికి ఎన్ని వందలమంది డాక్టర్లు, వైద్య సిబ్బందిని ఆ ప్రాంతాలకు తరలించి ఉండవలసింది? అటువంటి సన్నాహాలు అయిదు రోజులు గడచినా జరగలేదు అంటే అది ప్రభుత్వ వైఫల్యం అని చెప్పక తప్పదు అది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కాదు కేంద్రప్రభుత్వ వైఫల్యం అనికూడా చెప్పవలసి ఉంటుంది ఇరుగు పొరుగు జిల్లాలనుండి యిరుగు పొరుగు రాష్ట్రాలనుండి కూడా ఇటువంటి సమయాలలో కాకపోతే మరెప్పుడు వచ్చే వైద్య ఆరోగ్య సిబ్బందిని సమీకరించేది?

ఇప్పుడిక జరుగవలసింది వాదోపవాదాలుకాదు ఇప్పటి వరకు ప్రభుత్వం చేసిన సన్నాహాలు ఏ మూలకూ చాలవని అనధికారులే కాదు ఆయా ప్రాంతాల అధికారులు, మంత్రులు సైతం అంగీకరిస్తున్నారు.

ఇది కాలికి సంభవించిన విపత్తు! ఇది ఏ ఒక రాజకీయ పార్టీకి ప్రభుత్వ పక్షానికి లేదా ప్రతిపక్షాలకు సంబంధించిన సమస్యకాదు సమస్త ప్రజానీకమూ సకల రాజకీయపక్షాలు సకల ప్రజా సంస్థలు, పౌరులూ సమష్టిగా, కలసికట్టుగా ఎక్కడి కక్కడ సహాయ కృషి చేయవలసిన సమస్య.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష ప్రజాసహాయక కమిటీలను ఏర్పరచి అన్ని స్థాయిలోను సహాయక కార్యక్రమాలను సమ న్వయ పరచాలి స్వచ్ఛంద వైద్యదళాలు అయలుదేరాలి,

కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు సంభవించిన విపత్తుకు తగినస్థాయిలో ఇప్పుడైనా తనసహాయాన్ని సహకారాన్నిఅందిం చాలి. వైద్య దళాలను, మందులను యితర రాష్ట్రాలనుండి ఊడిక్కించాలి. సైన్యసాధన సంపత్తినంతనూ ఇంకా పెద్దఎత్తున పంపాలి. ధనసహాయం, వస్తు సహాయం అందించాలి

రాష్ట్రంలోని అన్నిప్రాంతాల ప్రజలు డబ్బు, మందులు, బట్టలు, ఆహార పదార్థాలు విరివిగా వసూలుచేసిపంపి ఆపదలో వున్న తమ సోదర ప్రజానీకాన్ని ఆదుకోవాలి ఒకక్షణంజాగు చేయవద్దు. ఎక్కడికక్కడే కదలాలి. చనిపోగా మిగిలిన వారిని బ్రతికించాలి. అదే నేటి మన విధ్యుక్తధర్మం! అదే ప్రభుత్వ తక్షణ కర్తవ్యం!!

30 వేల మందిని పొట్టబెట్టుకొన్న 1864 బందరు ఉప్పెన

చరిత్రపుటలనుండి...

[సరిగ్గా 113 ఏళ్ళక్రితం- 1864 నవంబరు 1వ తేదీన- బందరును ముంచెత్తిన ఘోర జలప్రళయం అగ్రహారాధృతికి 30 వేలమంది బలైపోయినట్లు జిల్లా అధికారి నివేదికలు ధృవీకరించాయి వీటిని, ప్రత్యక్ష సాక్షుల కథనాలను ఆధారం చేసుకొని ఆ ప్రళయాన్ని గూర్చి 1938 జనవరి "భారతి" మాస పత్రికలో శ్రీ అచంట లక్ష్మీనరసింహం గారి రచనలోని కొన్ని భాగాలను తిరిగి అంతటి విపత్తుకు గురై కోస్తాంధ్రప్రజ విలవిలపిస్తున్నఈవిషాదతరుణంలో పునర్ముద్రిస్తున్నాం. అలాగే 1779 లో 20 వేలమందిని బలిగొన్న అంతకుముందుతుపాన్ గూర్చి జిల్లా గెజిట్ నుండి సుప్రసిద్ధ చారిత్రక పరిశోధక పండితులు శ్రీ దిగవల్లి శివరావుగారు సేకరించిన సంక్షిప్త సమాచారాన్ని సైతం యిస్తున్నాం. ఈ విషయంలో మాకు విశేష సహాయ సహకారాలందచేసిన పూజ్యులు శ్రీ శివరావుగారి కెంతగానో కృతజ్ఞులం. సం॥]

౧౭౬౪ (1864) సంవత్సరము నవంబరు 1 వ తేదీ తెల్లవారేసరి కాపు కొందుపులకు దీపాళి పండుగయు, క్రైస్తవులకు ఆదివారమును (అల్ సైంట్స్‌డే) సరుచే ఒందరు కొరు లాదాలనోపాలమును, దాన్ని కీడుకు లపహాస్యమైన నెరుగక, సంతోషాంబుధి నోలలాడు చుండిరి. నాటి సంజ్ఞ యుగుట పల్లనేగాక జారీయాసందము నుండు కారణముండెను. క్షీణించియుండిన యీ పురాతన పట్టణ పత్తిక వ్యాపారములు మాంధ్రముగా నిర్మింపబడిన బెజవాడ-బందరు కాలువ ద్వారా కొలమిగా సాగి చేరిరాసు ముండెను. లాభ నిర్మించిన పక్షము దినములలోనే లక్షరూపాయల సరకులు ఎగుమతియై యుండెను.

గడచిన అక్టోబరు మాసమంతయు వర్షపు చిగుకులేక, అకసము నిర్మలముగానుండుటచే, వర్షాభావము వలన పైరులు చెడునని రైతులు భయపడుచు చుండిరి.

ఆనాడు తెల్లవారి నప్పటినుండియు గడచిన దినముల వైఖరి మారి, నిర్మలమైన యాకాశమున చెదిరినమబ్బుతునకలుకాన్పించి వర్షపు తుంపరలు ప్రారంభించెను.

అప్పటినుండి క్రమముగావర్షము హెచ్చి దిన మంతయు హోరున కురియ ముండెను. సాయంకాలము 4 గంటలకు సరకులతో నిండియున్న పడవలన్నిటిని రక్షణ కొరకు కష్టముతో లాకూనికి చేర్చి, లంగరువేసి, యినుప గొలుసులతో బందించిరి. అసమయ మున నోలిలు దొరగారు తమ కళాశాల యందు యింటరు క్లాసులో పాఠము చెప్పుచుండిరి. తుపాను వేగమును, దానితో అంధకారము హెచ్చుచుండుట ఆయన గమ నించుచునే యుండెను. కాని 5 గంటలు కొట్టినది అయన తన పాఠమును మానదలచ లేదు. 5 గంటలు వినబడగానే అయన పాఠము చాలించి, బాలురను చూచి "గుర్రలు ఎత్తివట్టుకొని, వీలైనంత త్వరగా యింట్లు చేరు"డని పంపివేసెను. తుపాను ప్రచండ ముగా సాగిరాచెన్నై. దారి పొడుగునను వృక్షములు ఊగిసలాడుచు, నేల కొరుగ సాగెను. ఇండ్ల పై కప్పులనుండి పెంకులు పేక ముక్కలవలె ఎగిరి పడుచుండెను. ఈ సమయముననే అతి పురాతనమును, శతాబ్దము క్రిందట డ్రేపరు దొర కూర్చుండెడి పవిత్ర నివాసమును నగు "ఎలైజా" పడ్డము నేలి గూలెను.

సాయంకాలము 6 గంటలయ్యెను. అప్పటికే తుపాను భీషణరూపము దాల్చుచే, లైట్ హౌసందు దీపం వెలిగించుట అసంభవమయ్యెను పిరికొంత సేపటికో దీపస్తంభము గిరిపోవునని ఎల్లరు భయ పడసాగిరి. నోలిలు కళాశాలయందు తలుపులు మూయుటకు గాని, దీపములు వెలిగించుటకు గాని సాధ్యము కాలేదు. పైకప్పు మీది పెంకు లెగిరిపోవుటచే వర్షము సంతతధారగా పడుచుండెను. ప్రధానాచార్యుడగు నోలిలుగారు అలికొక తువ్వాలు చుట్టుకొని, చాలసేపు కుర్చీపై నిలుచుండి, చుట్టను గిలి దాలులో, ఇటువలి సంవత్సరముండాడు మే మనుభవించిన తుపాను కంటె నిది చాల భయంకరమ"యని రైతుల్యము చెప్పుచుండెను. ఒకరి వెంట నొకటిగా సేవకు లెల్లరును వచ్చి తమ స్థానములలో నిలువలేకున్నామని యాయన చుట్టు జేరుచుండిరి. ఇంతలో గుర్రపు ఎనివాడు పంగెత్తుకొని వచ్చి సాల హరిసదనియు, గుర్రము కట్లు తెంచుకొని పెరుగెత్తినదనియు చెప్పెను. తమ ఇల్లు శిథిలమని వంటమనిషి, నాతని కుటుంబమును వచ్చి, స్నానపు గదిలో ప్రవేశించిరి.

రాత్రి 10 గంటలకు గుడిగాలి నిలిచిపోయి, తాండవ వేగముతో సముద్ర జలము భూమి మీదికి పొంగి నలంభించెను. ఆ ప్రళయ జలమునకు సాటిరాకుండ నిర్మించబడిన లారు తలుపులును, లాకులను పాడు తున్న నలుగురు లస్కరులును తొలి భూమిపాలైరి. అదృష్టవంతుడగు మరొక లస్కరు దైవవశమున చేజిక్కిన యొక కాటిచెట్టును అంటిపెట్టుకొని, ప్రవాహము వెంబడి పదునాలుగుమైళ్ళు కొట్టుకొనిపోయి, యవటి నుండి యీవలకు వచ్చి జీవించెను. అటులనే మరొక యదృష్టశాలియగు వృద్ధుడు పీటకు రోర (ఏలూరు క్రైస్తవ మిషనరీ వృత్తిని చాలించి బందరులో ప్రశాంత జీవన ము గడుపుతున్నవాడు) ప్రవాహము నందు చిక్కుకుని, తన ముందు తేలు తున్న యొక బండి చక్రమును బట్టుకొని, దాని సాయమున నొక యింటిపై కప్పునకెక్కి, ప్రాణములను గాపాడు కొనెను. ఈ సమయముననే బందరు కోటకును, సముద్రమునకును మధ్య కాపురమున్న 200 మంది పల్లెవాడు, స్త్రీ, పురుష, శిశువులు ఆ సంక్షుభిత మహోర్ధవమునకు ఎరయైరి. వారి జనపదము గుర్తిదరాకుండా రూపుమాసిపోయెను. పిమ్మట నా మహా ప్రవాహము నిర్నిరోధవేగమున సముద్రమునకు 5 మైళ్ళ దూరమునగల బందరు కోటను ముట్టడించెను.

రాత్రి సమారు 10 గంటలప్పుడు అకస్మికముగా నొక పెద్ద ధ్వనియు, మరికొంత సేపటిలోనే ప్రవాహము త్రోసుకొనివచ్చు చున్నట్లు కెరట ముల ధ్వనియు వినవచ్చెను. సముద్రము పొంగివచ్చి సమీపించినయు సీటిని దుచిచూడగా ఉప్పుగా ఉండెననియు సేవకులెల్లరును భయ భ్రాంతి చేతస్కులై పరువిడి వచ్చి మెయిడన్‌గారి కెరింగించిరి. పశువు లన్నియు ప్రవాహము నీడుకొనుచు వచ్చి, భవనముల లోపల ప్రవేశించెను. కెరటముంచే కొట్టబడిన పెద్ద యాబోటు మిగిలిన పశువులతో గలిసి పసాలోనికి చేరుకొనెను.

ఇంతలయు జూచి కుటుంబము వారందరును, సేవకులును ఆత్రముతో మేడమీద కెక్కిరి. ప్రవాహము క్రమక్రమముగా ఎత్తగుటయు, కెరటముల మీద తప్పలు తెప్పలుగా భాస్వరపు మంటలు రావడము వారు కన్నారా గాంచిరి. సేవకులతో గలిసి వారు మెట్లపై పాతిక మంది యుండిరి. ఆ గందరగోళములో మెయిడన్‌గారు కుమార్తె ధరించిన దుస్తులు (పట్లు పోనోరి కొట్టుకొని పోయెను. మెయిడన్‌గారు

(మిగతా 6వ పేజీలో)

1779 నాటి ప్రళయం...

క్రీస్తుశకము1779వసంవత్సరము అక్టోబరు 13వ తేదీన బందరు కోస్తాలో తుపాను వచ్చి సముద్రముపొంగి బందరు పట్టణమును ముంచివేసింది. ఇటీవలఅంటే 1864వ సంవత్సరము నవంబరు 1వ తేదీన వచ్చిన బందరు ఉప్పెనను గూర్చి వివరాలు చాలా మందికి తెలుసును గాని, ఈ పాత ఉప్పెన గూర్చి చాలా మందికి తెలియదు. ఇదికూడా 1864 నాటి ఉప్పెన వంటిపోరైన జల ప్రళయమే.

బందరు రేవులో సముద్రము పొంగి బందరులో డిలాందవారి దగ్గిప్యాక్టరీగిడ్డంగి దగ్గర 12 అడుగుల నిలువున నీళ్ళు నిలిచి అక్కడ 80 వేల వరహాల విలువ చేయు మాలు వస్తువుల నరుకును నాశనము చేసినది.

ఇంగ్లీషువారి ఫ్యాక్టరీ చాలా ఎత్తయిన స్థలములో నున్నది. అయినప్పటికి అక్కడ మోకాలు లోతు నీళ్ళు నిలిచినవి. అక్కడ వారు నిలువ చేసిన మిరియాలు, యితర మసాలా ద్రవ్యములు తడిసిపోయినవి. బందరు పట్నంలోని యిళ్ళ పై పెంకులన్నీ ఎగిరిపోయినవి. ఇంగ్లీషు కంపెనీ వారు కొట్లలో నిలువ చేసిన కాలికోట సకలాలు బనీను (బ్రాడ్ క్లాత్) వస్తువులు పాడైపోయినవి.

సముద్రము బందరు రేవు పడ్డ కట్టను, పంతెనలను, పట్నంలోని యిళ్ళను, మనుష్యులను కూడా తడిపివెట్టినది. చాలా ఓడలు, నావలు కొట్టుకొనిపోయినవి.

మచిలీపట్నంలోను, చుట్టుపట్ల గ్రామాలలోను కనీసము 20 వేల మంది పురుషులు, స్త్రీలు, పిల్లలు మునిగిపోయి మరణించిరి. ఆ శవాలను పూడ్చే వారు లేరు. ఆ శవాలు వీధులలో కుళ్ళి దుర్వాసన కొట్టుతూ వున్నవి.

ఇంగ్లీషు కంపెనీ వారి ఫ్యాక్టరీలో తడిసిపోయిన కాలికోట్టనిని ఎండబెట్టి అమ్మి వారికి కొంత లాభము యిచ్చి, సాధ్యమైనంత త్వరలో ఉడికి తెమ్మని చెప్పిరి. ఆలస్యమైతే కంపెనీవారి వ్యాపారానికి నష్టంవస్తుందని భయపడిరి.

బందరురేవును ముంచివేసిన ఉప్పెన తరువాత, ఊరిలో అంటువ్యాధులు వ్యాపించినవి. ఇంగ్లీషు జాతివారికి జబ్బులు చేసినవి.

ఈ పోరైన విపత్తునుంచివేరుకొనుటకు నికి చాలా కాలం పట్టింది. 1779 సంవత్సరమున ఈ ఉప్పెన తరువాత 85 సంవత్సరాలకు, అంటే - 1864వ సంవత్సరమున తిరిగి ఉప్పెన వచ్చి బందరు నగరాన్ని, సముద్రాన్ని అల్లకల్లోలం చేసినది. పూర్వ కాలంనాటి బందరు పైభాగమంతా మట్టిలో కలిసినది. చరిత్రాంశాలు కూడా విస్మృతమై పోయినవి.

"రా" సిబ్బంది సంఖ్య తగ్గింపు

లోక్‌సభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 24

పరిశోధన, విశ్లేషణా విభాగం (రా) లోని సిబ్బంది సంఖ్యను గణనీయంగా తగ్గించామని ప్రధాని శ్రీమొరార్జీదేశాయ్ నిన్న లోక్‌సభలో అన్నారు.

అత్యవసర పరిస్థితి నిమిత్తం "రా"లో ప్రత్యేకంగా నియామకాలు ఏమి జరగలేదని, అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన భర్తీల క్రమం కొనసాగుతున్నదని శ్రీ హెచ్. సి. కజ్యాయ్ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

"రా" పనిని అంతనా వేసి అది ఒక పోలీసు సంస్థగా మారిపోకుండా ప్రధాని చూస్తారా? అని శ్రీ వై. బి. చవాన్ అడిగారు.

"రా"లో అన్ని శాఖలకు చెందిన వారిని తీసుకోవటం జరిగిందనీ, పోలీసు యిందులో చేరకుండా నిరోధించ దలచుకోలేదని, ఒక దశమయిన దర్యాప్తులు జరపడానికి పోలీసుకు చెందినవారే మిక్కిలి అర్హులని ప్రధాని అన్నారు.

"రా"పై యిష్టంలేని అధికారిని అందులోనే అట్టిపెట్ట దలచుకోలేదనీ, అటువంటి వారు తిరిగితమ మాతృశాఖకు వెళ్ళవచ్చునని శ్రీ దేశాయ్ చెప్పారు.

తాను ప్రధాని పదవి స్వీకరించిన తరువాత "రా" సిబ్బంది సంఖ్యను తగ్గించాననీ, అది అంతరంగిక వ్యవహారాలలో ఏమీ చేయ దానికి వీలులేదని చెప్పానని అన్నారు. అంతకుముందు అది ఏమి చేసిందో తెలియదని శ్రీ కె. యల్. గుప్తాకు శ్రీ మొరార్జీ చెప్పారు.

మంత్రిత్వశాఖలకు 17 సి.ఎస్.ఐ.ఆర్ లేబరేటరీల అప్పగింత

న్యూఢిల్లీ, నవంబరు 24

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనామండలి (సి. యస్. ఐ. ఆర్)కి అనుబంధింపబడి వున్న 17 పరిశోధనా సంస్థలను సి. యస్. ఐ. ఆర్. మండలి విభాగాల వాటి వివిధ మంత్రిత్వశాఖల అనుబంధ సంస్థలుగా రూపొందించాలని నిన్న యిక్కడ జరిగిన సి. యస్. ఐ. ఆర్. సొసైటీ సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షతన నిన్న సాయంత్రం 11/2గంటలసేపు జరిగిన సమావేశంపై నిర్ణయం చేసింది.

వివిధ తరగతుల వినియోగదారులకు వినియోగపడే విధంగా బహుముఖ పరిశోధనలు జరిపే 30 లేబొరేటరీలు మాత్రం సి. యస్. ఐ. ఆర్. కు అనుబంధింపబడి వుంటాయి.

ఆ లేబొరేటరీల కార్యనిర్వాహక మండలుల్లో వినియోగదారులు, పారిశ్రామిక, మంత్రి వర్గాల, శాస్త్రవేత్తల, సాంకేతిక నిపుణుల ప్రతినిధులను చేర్చుకోడానికి వీలుగా ఒక ప్రముఖ వ్యక్తి చైర్మన్ పదవిక్రింద విస్తృత పరచబడతాయి.

సి.యస్.ఐ.ఆర్ భవిష్యత్తు పరిశోధనలు ప్రాజెక్టులు ప్రస్తుత పద్ధతులలో కాకుండా మార్పు చెయ్యబడతాయి. ఆ ప్రాజెక్టులు అఖిలభారత 'సమన్వయ స్వభావం కలిగిన ప్రాజెక్టులుగా, అనేక లేబొరేటరీల, శాస్త్రీయ సంస్థల పరిశోధనం ప్రాతిపదికపై రూపొందించబడతాయి.

భారత వ్యవసాయ పరిశోధనా మండలిలో కొనసాగుతున్న ప్రస్తుత కార్యకలాపాలకు అనుగుణంగానే సి. యస్. ఐ. ఆర్. భవిష్యత్తు పరిశోధనా ప్రాజెక్టులను రూపొందించే పద్ధతి వుంటుంది.

ఒకే ప్రాజెక్టులో పనిచేసే అధికసంఖ్యాక శాస్త్రవేత్తలు జరిపే సమన్వయ పూర్వక కృషి ద్వారా పరిశోధనలు సాధించే పరిశోధనగా కొత్త పద్ధతి వుంటుంది. దీని పర్యవసానంగా వెంటనే పరిశోధనలు సాధించడం వీలవుతుంది.

పేరుచేయ తలపెట్టిన 17 పరిశోధనా సంస్థల లో నేషనల్ లేబొరేటరీలు, మూడు మ్యూజియమ్‌లు, 10 సహకార పారిశ్రామిక పరిశోధనా సంస్థలు వున్నాయి.

వివిధ మంత్రిత్వ శాఖలకు అనుబంధింపబడే పై లేబొరేటరీలను, ఆయా శాఖల మంత్రులను చైర్మన్‌గా నియమించి రిజిస్టరు చేస్తారు. ఒక్కొక్క లేబొరేటరీ సి యస్ ఐ ఆర్ లాగ పని చేస్తుంది,

శ్రీ విజోల్ ఎన్నిక

కోహిమా, నవంబర్ 24

నాగాలాండ్ యు. డి.ఎఫ్. (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) లెజిస్లేటర్‌పార్టీ నాయకునిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజోల్ నేడు ఎన్నికయ్యారు.

బంగ్లాదేశ్‌పై శరణార్థుల దాడిని నిరోధిస్తున్నాం

రాజ్యసభలో శ్రీ మొరార్జీ సమర్థన

న్యూఢిల్లీ, నవంబరు 24

భారతదేశ భూభాగం నుండి యితర దేశంపై దాడిచేయడానికి ఎవరినీ అనుమతింపబోమని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న రాజ్యసభలో బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యను ప్రస్తావిస్తూ అన్నారు.

బంగ్లాదేశ్ నుండి శరణార్థులు వస్తున్న వార్తపై శ్రీ కల్యాణ్‌రాయ్ తదితరులు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై జరుగుతున్న చర్చలో జోక్యం చేసుకుంటూ, "ఈ దేశం నుండి మరోదేశంపై దాడి జరగడానికి వీలులేదు. దీనిని అర్థం చేసుకోవాలి" అని అన్నారు.

దాదాపు పెయ్యిమంది శరణార్థులను బంగ్లాదేశ్‌కు బలవంతంగా పంపారని, వారిని అక్కడ ఉరితీశారని శ్రీ రాయ్ చేసిన విమర్శను ప్రస్తావిస్తూ, ఎవరినీ బలవంతాన వెళ్ళగొట్టలేదనీ, వారంతటవారే వెళ్ళిపోయారని ప్రధాని అన్నారు.

"మేము చేసినదల్లా ఈ భూభాగం నుండి వారు దాడిచేయకుండా నిరోధించాము" అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ బెదిరింపులకు ప్రభుత్వం లొంగిపోయి పనిచేస్తూఉన్నదంటూ సంతకాలు చేసిందని శ్రీ హెచ్. డి. మాలవీయ చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ "ప్రపంచంలో నేను ఎవరి బెదిరింపులకూ లొంగిపోను" అని అన్నారు.

బంగ్లాదేశ్‌లోని మైనారిటీ వర్గాలు బాధలకు గురికాకుండా చూడాలని, లండన్‌లో బంగ్లాదేశ్ అధ్యక్షులు జనరల్ జియావుర్ రహ్మాన్‌తో చర్చలు సంతృప్తికరంగా వెళ్లడిందా నని, అలా జరుగకుండా చూస్తానని ఆయన హామీ యిచ్చారని శ్రీ మొరార్జీ అన్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని సైనిక నియంతృత్వముగా అని శ్రీకల్యాణ్‌రాయ్ పేర్కొనడాన్ని శ్రీ మొరార్జీ గట్టిగా జేడు. సాధారణ పదజాలంతో ఒక పొరుగుదేశ ప్రభుత్వాన్ని కించపరచడం తనకు రుచించదని ఆయన అన్నారు. అక్కడే ప్రభుత్వమున్నా దానితో స్నేహ సంబంధాలు పెట్టుకొంటానని అన్నారు.

అంతకుముందు ప్రధాన తీర్మానానికి విదేశాంగ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ సమరేంద్ర కుంతూ సమాధానమిస్తూ, దేశంలో అక్రమ ప్రవేశాలను శరణార్థులుగా చెప్పడానికి ప్రయత్నించకూడదని, ఈ సమస్యను ఎక్కువచేసి చెప్పినచో రెండు దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.

భారతదేశం నుండి బలవంతంగా నెట్టివేయబడిన శరణార్థులలో 160 మందిని బంగ్లాదేశ్ సైనిక ముఠా ఉరితీసిందని శ్రీ కల్యాణ్‌రాయ్ విమర్శించారు.

బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని శ్రీ హెచ్. డి. మాలవీయ అన్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం మైనారిటీలపట్ల సమభావంతో వ్యవహరించడానికి భారత్ ఏమైనా చేయగలుగుతుందా అని శ్రీమతి పూర్ణి ముఖర్జీ ప్రశ్నించారు.

రాష్ట్రాల విభజన ప్రతిపాదన లేదు

లోక్‌సభలో మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 24

రాష్ట్రాల పునర్విభజన ప్రతిపాదన ఏమీ లేదని నిన్న లోక్‌సభలో హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ధనిక్‌లాల్‌మండల్ అన్నారు.

ఇటువంటి ప్రతిపాదన ఏదీ లేదని ప్రధాని శ్రీ మొరార్జీ, హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌లు యిదివరకే చెప్పారని శ్రీ చిత్తూరు, శ్రీ నిర్మలచంద్ర జైన్‌ల ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో సహా పలువురు రాజకీయ ప్రముఖులు చేసిన ప్రకటనల దృష్ట్యా, ఈ సమస్యను సమూలంగా ప్రభుత్వం పరిశీలిస్తుందా? అని శ్రీ చిత్తూరు ప్రశ్నించారు.

ప్రభుత్వం అందుబాటులో లేని కారణంగా చిన్న రాష్ట్రాలుగా విభజించాలని పెద్ద రాష్ట్రాల రాజకీయ పార్టీలు కొన్ని అభిప్రాయ పడుతున్నాయా? అని నిర్మల చంద్రజైన్ ప్రశ్నించారు.

చిన్న రాష్ట్రాలుగా విభజించడంవల్ల పరిపాలనా సామర్థ్యం పెరుగుతుందనే విశ్వాసం ప్రభుత్వానికి లేదని, రాష్ట్ర పరిమాణంపై పరిపాలన సామర్థ్యం ఆధారపడదని శ్రీ మండల్ అన్నారు.

అత్యంత రహస్యఫైళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 23

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తన సహచరులకు (మాజీ మంత్రులు) సలహా నిచ్చిన అత్యంత రహస్యమైనఫైళ్ళు తనకు అందజేసినట్లు వచ్చిన వార్తలను ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో ఖండించారు.

పై మేరకు ఢిల్లీనుండి వెలువడే వార పత్రికలో వచ్చిన వార్తలు నిరాధారమైనవని కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. లక్ష్మణ్, మరో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ దేశాయ్ తెలిపారు.

కక్కడ సహాయ కృషి చేయవలసిన సమస్య.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష ప్రజాసహాయక కమిటీలను ఏర్పరచి అన్ని స్థాయిలోను సహాయక కార్యక్రమాలను సమన్వయ పరచాలి స్వచ్ఛంద వైద్యదళాలు అయలుదేరాలి,

కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు సంభవించిన విపత్తుకు తగినస్థాయిలో ఇప్పుడైనా తనసహాయాన్ని సహకారాన్నిఅందించాలి. వైద్య దళాలను, మందులను యితర రాష్ట్రాలనుండి ఊడిక్కించాలి. సైన్యసాధన సంపత్తినంతనూ ఇంకా పెద్దఎత్తున పంపాలి. ధనసహాయం, వస్తు సహాయం అందించాలి

రాష్ట్రంలోని అన్నిప్రాంతాల ప్రజలు డబ్బు, మందులు, బట్టలు, ఆహార పదార్థాలు విరివిగా వసూలుచేసిపంపి ఆపదలో వున్న తమ సోదర ప్రజానీకాన్ని ఆదుకోవాలి ఒకక్షణంజాగు చేయవద్దు. ఎక్కడికక్కడే కదలాలి. చనిపోగా మిగిలిన వారిని బ్రతికించాలి. అదే నేటి మన విధ్యుక్తధర్మం! అదే ప్రభుత్వ తక్షణ కర్తవ్యం!!

కేరళలో తుపానువల్ల రు.10 కోట్ల నష్టం: ముఖ్యమంత్రి ఆంథోనీ వెల్లడి

తిరువనంతపురం, నవంబరు 24

కేరళలో వరదలు, తుపానువల్ల కొండ చరియలు కూలిపడినందువల్ల సంభవించిన నష్టం రు. 10 కోట్లవరకు వుంటవచ్చునని అధికార పూర్వకంగా అంచనావేయబడింది.

ఇయితే తుపాను సంభవించిన ప్రాంతాలలో 72 మంది ప్రజ

పెద్దాపురం డివిజన్‌లో రు.10కోట్ల మేరకుపంటనష్టం

పెద్దాపురం, నవంబరు 24

ఇటీవల సంభవించిన తుపాను, వరదల వల్ల పెద్దాపురం డివిజన్‌లోని పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని, ఎల్లవరం తాలూకాలలో రు. 10 కోట్లు విలువగల పంటలనష్టం సంభవించింది

కోతకోసి పనలపై వున్న వరిపంట వరద నీటిలో కొట్టుకుపోయింది. తాలూకాలో చెరకు, మిరప, పొగాకు తోటలు వరదనీటిలో మునిగి పోయాయి.

పెద్దాపురం, వడ్లమూరు, పులిమేరు, కట్టమూరు, చదలాడ, ఎర్రకోటలు, రాజుపాలెం, వీరవరం, ప్రొదంటమూరు, వెల్దుర్తి తదితర గ్రామాలలో వందలాది ఇళ్ళుకనష్టాలు సంభవించాయి.

ఆర్. డి. ఓ శ్రీ యం. యస్. మూర్తి, తహశీల్దార్ శ్రీ నాగభూషణంలు తుపాను బాధితులకు 45 క్వింటాళ్ళ బియ్యం పంచిపెట్టారు. ఆర్థిక సహాయం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

రెవిన్యూ కమీషనర్ శ్రీ యం. ఆర్. పాయ్, సహకార శాఖ మంత్రి శ్రీ ఐతిన సుబ్బారావు, జిల్లా కలెక్టర్ శ్రీ యస్. నారాయణన్ తదితర అధికారులు రంగంపేట సమితిలోని గ్రామాలను సందర్శించారు.

పెద్దాపురంలో ఈ నెల 19 న ఒక ఇల్లు కూలి 65 సంవత్సరాల మహిళ ఒకరు మరణించారు.

స్థానిక శాసన సభ్యుడు శ్రీ పంతం పద్మనాభం కూడా వరదబాధిత ప్రాంతాలలో పర్యటించారు.

తిరువూరు తాలూకాలో తుపాను బీభత్సం !

19 రాత్రి వర్షంలో వచ్చిన పెనుగాలి వల్ల తాలూకా వ్యాపితంగా తీరని నష్టం జరిగింది. ప్రతి గ్రామంలోనూ పూరిళ్ళు కూలిపోవడం, కప్పులు లేచిపోవడం, గోడలు కూలిపోవడం జరిగింది. నష్టపోని పూరిల్లు అంటూలేదు. ప్రహరీ గోడలు సైతం కూలిపోయాయి. తిరువూరులో 11 దుక్కులవర్షం రికార్డయింది. కొన్ని పెంకటిళ్ల కప్పులు కూడా దెబ్బతిన్నాయి.

తాలూకా వ్యాప్తంగా ఇప్పటికందిన సమాచారం ప్రకారం, ఊటుకూరులో ఇద్దరు, చుందిరాంపాడులో ఒకరు, రంగాపురంలో ఒకరు చనిపోయారు. పశువులు, పందులు, మేకలు వందల సంఖ్యలో చనిపోయినట్లు వార్తలందుతున్నాయి. తహశీల్దారు వారి నివ్వింది గ్రామాలలో పర్యటించి నష్టాల వివరాలు సేకరిస్తున్నారు. అన్ని గ్రామాలనుండి సమగ్రమైన సమాచారం ఇంకా అందలేదు.

అత్యధిక సంఖ్యలో చెట్లు మొదళ్ళతో సహా కూలి పోయాయి. తాలూకాలో మామిడి తోటలు జాస్తిగా వున్నాయి. అత్యంత ఫలదాయకమైన ఈ తోటల నష్టం మిక్కుటంగా వుంది.

అనావృష్టి కారణంగా ఎండిపోయినది పోగా 18వేల ఎకరాలలో వరిపంట తాజాతుపాన్ బీభత్సంలో సమూలంగా గింజరాలి పోవడం, నీళ్ళలో మునిగి పోవడం జరిగింది.

వర్జీనియా పొగాకు, మిర్చితోటలు, కంది పైరు పూర్తిగా నష్టపడ్డాయి. పొట్ట మీదవున్న జొన్న పెనుగాలికి విరిగిపోయి నేలమట్టం కావడంవల్ల జరిగిన నష్టం అపారం.

తిరువూరు డిపోనుండి మధిర, నూజివీడు రూట్లలో రోడ్లపై గండ్లు పడటం, వాగులు రావడంవల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం జరిగింది. విద్యుత్‌లైనులు, టెలిఫోన్‌లైనులు చెడిపోయి విద్యుత్ సరఫరా, కమ్యూనికేషనులు గత మూడు దినాలుగా నిల్చిపోయింది.

శ్రీ సుంకర వీరభద్రరావు ప్రకటన

గోరుచుట్టుపై రోకటిపోటు అన్నట్లు ఇప్పటికే అనావృష్టివలన పంటలు నష్టపోయిన రైతాంగం ఈ తుపాన్ దెబ్బకు కోలుకోలేని దుస్థితికి గురైంది. వరిపైర్లు, పెద్ద పంటలు నష్టపడటంవలన వ్యవసాయ కార్మికులు భృతికి కోల్పోయారు.

ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కిరోసిన్ లీటరు రు. 1_75, పంటసూనె కిరో రు. 8_75,బియ్యంకిలో రు.2_10, ఈవిధంగా పప్పులు మున్నగు అన్ని సరుకులపైవ్యాపారస్థులు రేట్లుపెంచి అమ్ముకుంటున్నారు. కిరోసిన్ మున్నగు అత్యవసర సరుకులు బ్లాక్ చేస్తున్నారు.

ఈ సంక్షోభంలో సతమతమవుతున్న రైతాంగాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవలసి వుంది. యుద్ధ ప్రాతిపదికపై వెంటనే కరువు పనులు చేపట్టి వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించవలసి వుంది. ఇళ్ళు, వాకిళ్ళు, పశువులు నష్టపోయి ప్రజానీకానికి వెంటనే ఆర్థిక సహాయం అందజేయాలనీ, ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలనీ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భీమవరం తాలూకాలో

19 వ తేదీ సంభవించిన పెనుతుపాను, వరదలవల్ల భీమవరం పట్టణంలోని హరిజనవాడ, పెదపేట, గుమ్మపేట, మెంటెవారి తోట, తూర్పు హరిజనపేట, రాయుంబలుబుడూడి, చెన్నమరంగనిపాలెం, నెర్రూరు తదితరాలలో ఇండ్లు పూర్తిగా నేలమట్టమై పోయాయి.

రెప్పు, మోటారు వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్, నీటి సరఫరాలు పూర్తిగా నిలిచిపోయాయి. టెలిఫోన్ కనెక్షనులు దెబ్బతిన్నాయి.

తాలూకాలోని నరసాపురం ప్రాంతంలోని గ్రామాలు తుపానులో మునిగిపోయాయి. వరి పనలు, వాస్తవాలు గడ్డివాములు కొట్టుకుపోయాయి. ఈ ప్రాంతంలోని గ్రామాలన్నీ జలమయమయ్యాయి. కనుచూపుమేరలో ఒడ్డు అనేది కన్పించకుండా పోయింది.

గ్రామాలలో ఇళ్ళు పూర్తిగా దేలపట్టమై పోయాయి. మెరక ప్రాంతాలకు ప్రజలు వలసలు పోతున్నారు. ఉప్పెనకాకిడికి గురైన గ్రామాలలో మంచినీటికి తీవ్రమైన కొరత ఏర్పడింది.

తక్షణమే పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలను ప్రారంభించి దిక్కుతోచని స్థితిలో వున్న ప్రజలను ఆదుకోవలసిందిగా భీమవరం ఎట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వీరవల్లి సత్యన్నారాయణ, తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ యల్. సాంబమూర్తి, తాలూకా కమ్యూనిస్టు సమితి విడివిడిగా చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ తానగరం వర్క్‌షాపుకు అపార నష్టం

విజయవాడలోని శ్రీతానగరం పి. డబ్ల్యు. వర్క్‌షాపుకు అపార నష్టం సంభవించింది. ఇందులో ప్రధాన భాగమైన పెన్‌స్టాక్ నిర్మాణము, వంతధార క్రిస్టగేట్లు నిర్మాణం చేసిన పెద్ద పూర్తిగా నేలమట్టమై పోయాయి.

మిగిలిన మిషనరీషెడ్లు, స్టోర్స్ షెడ్లు, బోటుయార్డు షెడ్డు, చుట్టూ వున్న ప్రహరీ గోడలు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి.

నష్టం విలువను అంచనావేస్తున్నారు.

రామచంద్రపురం తాలూకాలో 50 శాతం పంట నష్టం

ఇటీవల సంభవించిన తుపానువల్ల రామచంద్రపురం తాలూకాలో వరిపంటకు 50 శాతం మేరకు నష్టం కలిగినట్లు రామచంద్రపురం శాసన సభ్యులు శ్రీ ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు.

కోత కోసిన పంట కొట్టుకపోయిందని, మిగతాది నీటిలో మునిగిపోయిందని ఆయన తెలిపారు.

పన్ను వసూళ్ళను వాయిదా వేయవలసిందిగానూ, రైతులకు విత్తనాలను సరఫరా చేయించవలసిందిగానూ ఆయన ముఖ్యమంత్రికి, జిల్లాకలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

కాజ, ఆ పరిసర గ్రామాలలో నేలమట్టమయిన ఇళ్ళు

పెను తుపానువల్ల దివి తాలూకా కాజ, మందపాలెం, మంచ్లిమూలపల్లి, కలాయి గుంట గ్రామాలలో అనేక గృహాలు నేలమట్టమయ్యాయి.

ప్రభుత్వం వెంటనే తగిన సహాయాన్ని అందచేయవలసిందిగా బాధితులు కోరుతున్నారు.

సహాయ కార్యక్రమాల నిమిత్తం అఖిలపక్ష కమిటీ ఆవశ్యకత

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ శ్రీహరి విజ్ఞప్తి

మచిలీపట్నం, నవంబరు 23

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరి,బందరు తాలూకా, దివి సముద్రప్రాంతాలలో జరిగిన తుపాను బీభత్సం కనీవినీ ఎరుగనంతగా ఉందని, ప్రాణనష్టం చాలా హెచ్చుగా జరిగిందని తెలుపుతున్నారు.

ప్రాణ నష్టంతోపాటు ఇళ్ళకు సంభవించిన నష్టం అపారం. వరి, అరటి, చెరకు, తమలపాకు,సపుపు తోటలు సర్వ నాశనమైపోయాయి. రైతుల దీనావస్థ వర్ణనాతీతం. చేనేత కార్మికులు ఇళ్ళు, మగ్గాలు, పోయి నిరాశ్రయులైనారు. వ్యవసాయ కార్మికుల గోడు అనూహ్యం అని ఆయన తెలిపారు.

సహాయ కార్యక్రమాలను సమన్వయపరచి సమర్థవంతంగా నిర్వహించేందుకు తక్షణం అఖిల పక్ష సహాయక కమిటీలను ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

బందరులో రాడారు కేంద్రాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని శ్రీ శ్రీహరి ప్రభుత్వాన్ని కోరారు.

తుపానులో నష్టపోయిన వారి కుటుంబాలను, ఇళ్ళు, పంటలు, పశువులు నష్టం సంభవించి అనేక బాధలకు గురి అయిన ప్రజలను జిల్లా కమ్యూనిస్టు సమితి తరపున ఆయన సానుభావం ప్రకటించారు. ప్రజాసంఘాల సహకారంతో పార్టీ కార్యకర్తలు ఎక్కడికక్కడ సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర మహిళా సమాఖ్య సంతాపం

రాష్ట్రంలో పెను తుపాను విజృంభణ వల్ల వేలాది మంది మృతి చెందడంపట్ల ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. భారీ నష్టాలకు గురైన పేద ప్రజానీకానికి తన సానుభూతి తెలిపింది.

దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి తుపాను బాధితులసహాయ కార్యక్రమాల నిమిత్తంపెద్ద మొత్తంలో నిధులను కేటాయించవలసిందిగా మహిళా సమాఖ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

మహిళా కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో చురుగుపాల్గొనవలసిందిగా శ్రీమతి ఎస్. రాజ్ గౌడ్, శ్రీమతి గుజ్జల నరసాదేవి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ స్వర్ణ వేమయ్య

కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, ఒంగోలు జిల్లాల్లో కనివిని ఎరుగని విధంగా సంభవించిన తుపానువల్ల మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

మరణించిన వారి కుటుంబాల సహాయార్థం ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా ఆయన అన్ని ప్రభుత్వ సంస్థలకు, రాజకీయ పార్టీలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సుందరయ్య ప్రకటన

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ పి. సుందరయ్య దిగువ పత్రికా ప్రకటన చేశారు.

భయానకమైన తుపాను సముద్రపు అలల పొంగువల్ల ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలోని చీరాల, బాపట్ల, రేపల్లె, దివి, మచిలీపట్నం తాలూకాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దివి తాలూకాలో 21 గ్రామాలు, గుంటూరు జిల్లాలో 20 గ్రామాలు ఊడ్చిపెట్టుకు పోయినట్లు చెప్పబడుతున్నది. 10 వేలమందికి పైగా మనుషులు ప్రాణాలు కోల్పోయారు. 5 లక్షల ఎకరాలలో వరి పైరు, చెరకు, అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఆకస్మిక అనూహ్యమైన ప్రకృతి వైపరీత్యానికి అధికార యంత్రం ఉక్కిరి బిక్కిరై పోయింది. ఆదుకోవడానికి వారు ప్రయత్నిస్తున్నారు. అయితే అవసరానికితగినంతగా లేదు.బాధకు గురైన ప్రజలకు తక్షణం సహాయం అందించడానికి అధికార యంత్రాంగంలో సహకరించడం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సంఘ సేవా, మానవతా సంస్థలు, వ్యక్తుల బాధ్యత.

అందువల్ల, మార్క్సిస్టుపార్టీ, జనతా పార్టీలు నేడు జరప తలపెట్టిన బంద్‌ను వాయిదా వేసుకుని, తుపాను సహాయక అత్యవసర కర్తవ్యంపై కేంద్రీకరణకు నిశ్చయించాయి.

శ్రీ బలరాం సంతాపం

రాష్ట్రంలో సంభవించిన పెను తుపాను వల్ల భారీ నష్టాలు సంభవించడం పట్ల కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. ఇ. బలరాం తిరువనంతపురం నుండి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణకు పంపిన టెలిగ్రాంలో తీవ్ర విచారాన్ని వ్యక్తంచేశారు. తుపానువల్ల మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఒంగోలు తాలూకా చీమకుర్తిలో పెనుగాలికి పూర్తిగా నష్టపోయిన తమలపాకు పంట.

అసాధ్యంగా పరిణమిస్తున్న మృతదేహాల తొలగింపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబర్ 24

దివిసీమలో వున్న వేలాది మృతదేహాలను తొలగించటం అసాధ్యంగా పరిణమిస్తున్నది.

అతి కష్టంమీద నేటిమధ్యాహ్నం వరకు 16 మృతదేహాలను వెలికితీశారు.

జయపురంవద్ద ఎనిమిది మృతదేహాలను, భావదేవరపల్లి వద్ద ఎనిమిది మృత దేహాలను వెలికి తీశారు. మృతదేహాలను బందువులు గుర్తింపుకై కొంతసేపు వుంచి దహనం చేయాలని లేదా ఖననం చేయాలని అధికారులు భావిస్తున్నారు. నేడు అవనిగడ్డ - కోడూరు రోడ్డులోను, భావదేవరపల్లి రోడ్డులో కొంత దూరాన్ని సుగమం చేశారు.

అవనిగడ్డ, నాగాయలంకకు దూరంగా వున్న గ్రామాలకు వెళ్ళటం ఎలా అన్నది సమస్యగా పరిణమించింది. పాలకాయతిప్ప, దిండి, చొల్లపాలెం, ఇరాలి, మూలపాలెం గ్రామాలకు యింతవరకు సహాయక సిబ్బంది సంఖ్యలో వెళ్ళలేక పోయింది.

ఆ గ్రామాలకు సాధారణ పరిస్థితులలోనే ప్రయాణ సౌకర్యాలుండవు. అంతా జలమయమయినపుడు మరీ కష్టం.

మనుషులు మృతి చెంది 90 గంటలకు పైగా గడిచింది. మృతదేహాలు ఒకచోట లేవు. వివిధచోట్ల చిక్కుకు వున్నాయి. ఆ మృతదేహాలను పట్టుకుంటే ఏ అవయవానికి ఆ అవయవం ఊడివస్తుందని భయపడుతున్నారు. దివి సీమ అంతా దుర్గంధ పూరితమైవుంది. మృతదేహాలను తీయటానికిగాని కనీసం కాకటానికిగాని స్థానిక ప్రజలు భయపడుతున్నారు.

మృతదేహాలను తొలగించటానికి విజయవాడనుండి వందమంది అవనిగడ్డ చేరుకున్నారు. వారు ఎంతమందిని తొలగించగలరన్నది ఒక ప్రశ్న.

కాకినాడనుండి 6 ప్లేటూన్లు, హైదరాబాదునుండి 2 ప్లేటూన్లు అవనిగడ్డ, నాగాయలంకలు చేరుకున్నాయి. వీటిని మృతదేహాలను తొలగించటానికి పంపుతున్నారు.

విజయవాడ నుండి వెళ్ళిన వందమంది కార్మికులు వీరికి సహాయపడుతున్నారు.

సైన్యం వినియోగం ?

సహాయ కార్యక్రమాలతో అనుభవము కలిగిన సైన్యాన్ని వినియోగించ పోవటాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. నావికా బృందాలయితే సముద్రంలో మోటారు పడవల ద్వారా వచ్చి సముద్రతీర గ్రామాలలో ప్రవేశించటం సులభమని భావించబడుతున్నది. ఒక గ్రామంనుండి మరో గ్రామం వెళ్ళటానికి చిన్న చిన్న దోనెలు అవసరం. వాటిని యింతవరకు తెప్పించలేదు.

సహాయ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించటానికి అవనిగడ్డ, కోడూరు, నాగాయలంకలలోపైర్‌లెస్‌కేంద్రాలనుఏర్పాటు చేశారు. కార్యక్రమాలను నిర్వహించే అధికారులకు మంత్రుల పర్యటనలు కొంత అవరోధాన్ని కల్గిస్తున్నాయని తెలుస్తున్నది. బి.ఎ.యస్. అధికారి శ్రీ ఎ.వి.యస్. రెడ్డి ప్రత్యేకంగా యిక్కడ నియమించబడ్డారు.

వ్యాధి నిరోధక ఇంజక్షనులు నిన్న సాయంత్రం నుండి పెద్దఎత్తున యిస్తున్నారు. అంటురోగాలు రాగలవన్న భయంతో పెక్కుమంది స్వయంగా చేయించుకుంటున్నారు.

కొందిశీకుల తరలింపు

నాగాయలంక, అవనిగడ్డలకు చేరుకున్న వేలాది మందిని యితర ప్రాంతాలకు తరలించటానికి అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రేపటినుండి యీ కార్యక్రమం ప్రారంభం కాగలదని జిల్లా కలెక్టరు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ భోజన ఏర్పాట్లు చేయించుతున్నట్లు ఆయన తెలిపారు.

మూలపాడులో పది మంది మృతి

విజయవాడ, నవంబరు 24

తుపాను నష్టం పల్లపు ప్రాంతాల్లోనేగాక మైలవరం, తిరువూరు, నూజివీడు, ఎండిగామ, జగ్గయ్యపేటవంటి మెట్ట ప్రాంతాల్లో కూడా పుగాకు, మిర్చి, పత్తి తదితర వాణిజ్యపంటలు బాగాదెబ్బతిన్నాయి.

ఏ. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ బసుమోలు వెంకట్రావుమొన్నతాఏవిషయంతెలిపారుమూలపాడులో పదిమంది, ఇబ్రహీం పట్నంలో ఇద్దరు, కాటూరులో ఒకరు మరణించారని చెప్పారు. విజయవాడలోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ ఆయన పర్యటించారు.

కంకిపాడు ప్రాంతంలో వసుపు, చెరకు, అరటి, తమలపాకు పంటకూ, పళ్ళతోటలకు బాగా నష్టం జరిగినట్టు వార్తలందాయన్నారు.

గుంటూరులో చుక్కలంటిన కిరోసిన్, పప్పుల ధరలు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 23

చేబ్రోలు, పొన్నూరు బాపట్ల పరిసర ప్రాంతాలలోని అనేక గ్రామాలు ఇప్పటికీ నీటిలోనే మునిగి వున్నవని, రేపల్లె తాలూకా ప్రాంతములకన్నా పైన పేర్కొన్న ప్రాంతముల పరిస్థితి అత్యంత భయానకంగా వున్నదని ఈ రోజు హెలికాప్టర్‌పై బాపట్ల, పొన్నూరు, చేబ్రోలు, రేపల్లె మున్న గు ప్రాంతాలను పరిశీలించి వచ్చిన జిల్లా కలెక్టరు శ్రీ సి. ఆర్. కమలనాధన్ నిన్న తెలియ చేశారు.

ఈ రోజు హెలికాప్టర్ పైన రవాణా మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య, జిల్లాలో ప్రత్యేకంగా నియమించబడిన స్పెషలాఫీసర్ శ్రీ శ్రావణకుమార్ జిల్లాకలెక్టరుశ్రీకమలనాధన్ పైన పేర్కొనిన ప్రాంతాలను పరిశీలించి వచ్చారు. కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ 5 అడుగుల ఎత్తున నీరు ప్రవహించుతూందని జిల్లా కలెక్టరు తెలియచేశారు.

అనంతరం ఆ ప్రాంతాలకు అన్నం, రొట్టెల పొట్లాలను హెలికాప్టరు ద్వారా పంపించారు.

గుంటూరు పట్టణంలో మరణించిన వారి సంఖ్య 202 కు చేరినదని, రేపల్లె తాలూకాలో 84 కు పెరిగిన దని డి. ఆర్. ఓ. శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు.

గుంటూరులో కిరోసిన్ లీటర్ 3 రూపాయలు, కందిపప్పు కిలో 6_50 రు. లకు పెరిగింది.

గుంటూరు సమీపంలోని పొత్తూరు వోలు నాయుడుపాలెం గ్రామాలమధ్య 500 చనిపోయిన గొర్రెలు కుళ్ళి దుర్వాసన కొడుతున్నవని, ఇప్పటివరకు వాటిని తొలగించనే లేదని శాసన సభ్యులు శ్రీ యన్. వెంకటరత్నం పేర్కొన్నారు.

ఈ రోజు అధికారుల సమావేశంలో మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ కూలిన ఇళ్ళలెక్కలు తయారుచేయుటలోను, నష్ట పరిహారం చెల్లించు జాబితాలు రూపొందించుటలోను అధికారులు పుదారంగా సానుభూతితో వ్యవహరించాలని, అల్లా అని బోగస్ లెక్కలు తయారు చేసువద్దని మంత్రి శ్రీ హనుమయ్య విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేకాధికారి శ్రీ శ్రావణ్‌కుమార్ ఆఫీసర్లను వుద్దేశించి మాట్లాడుతూ నిర్వాసితుల వివరాలు సేకరించుటలోను, సహాయం అందించుటలోను ఎటువంటి అవకతవకలు జరిగినవని తమ దృష్టికి వచ్చిన ఎడల ఎటువంటి ఆఫీసర్లనైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కమలనాధన్ మాట్లాడుతూ వ్యాపారులు ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అధిక ధరలకు అమ్మినట్లు ఫిర్యాదు వస్తే అటువంటి వ్యాపారులను కఠినంగా శిక్షిస్తామని, బాధితుల సహాయ కార్యక్రమములలో లోపాలు జరిగిన ఎడల తమ దృష్టికి ప్రజలు తీసుకొని రావాలని, తాము వెంటనే లోపాలను సరిచేస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గుంటూరు తాలూకా అమరావతి సమీపం లోనినాయుపూడివద్ద మరపడవ25మందిప్రయాణీకులు, 7గురు బోటు నిండితో ప్రయాణిస్తూ మునిగిపోయిందని 7 గురు ప్రయాణీకులు 5గురు బోటు నిండితో చెక్కతైపైన ఈదినప్రాణాలతో బయటపడినారని మిగిలిన వారిజాడ తెలియలేదని పోలీసు అధికారులు తెలియచేశారు.

ఈ రోజు గుంటూరులో జరిగిన అధికారుల సమావేశంలో శ్రీ శ్రీకృష్ణపాల్గొంటూ తాను చూసివచ్చిన ఆ ప్రాంతాలలో జరిగిన నష్టాల వివరాలను తెలియచేశారు.

ఈ సమావేశంలో గుంటూరుజిల్లా బాధ్యతలు చూడటానికి ప్రత్యేకంగా నియమితులైన శ్రీ శ్రావణ్ కుమార్, యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణ చర్యలు

అంటువ్యాధులను నిరోధించుటకు మున్సిపల్ ఆరోగ్యశాఖ గుంటూరులోని 100 పబ్లిక్‌బావులలో క్లోరిన్ మందువల్లారని 10 వేల ప్రైవేట్ బావులలో కూడా క్లోరిన్‌చల్లుట ప్రారంభిస్తారని మున్సిపల్ కమిషనర్‌అండ్ స్పెషలాఫీసర్ శ్రీ పి. నాగేశ్వరరావు తెలియచేశారు.

గుంటూరు పట్టణములో నీటిసరఫరాకొనసాగించుటకు మున్సిపల్ ఇంజనీరింగుశాఖాధికారులు కృషి చేస్తున్నారని ఈ రోజు విద్యుత్ శక్తి వస్తే 24వ తేదీకి కుళాయిలలో నీరు సరఫరా చేయుట సాధ్య మవుతుందని కూడా మున్సిపల్ కమిషనర్ అండ్ స్పెషలాఫీసర్ తెలియచేశారు.

ఆర్.టి.సి. బస్సులు గుంటూరు నుంచి తెనాలికి వయా నారాకోడూరు మీదుగా నేటి సాయంత్రం నుంచి నడుస్తున్నవి.

గుంటూరులో లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని వారిలో 30 వేలమంది బాధితులకు ప్రభుత్వం ఆశ్రయం కల్పించినదని అధికార వర్గాలు తెలియ చేసినవి.

అయినవాళ్ళెందరో చెట్టుకొకరు, పుట్టకొకరు కాగా దిక్కుతోచని స్థితిలో బావురుమంటున్న వారెందరో...

తుపాను బాధితులకు సహాయం అందించడానికి ఐ.రా.స సంసిద్ధత

ప్రధానికి పంపిన సందేశంలో వాల్థీమ్ వెల్లడి

ఐ. రా. స, నవంబరు 24

ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బీభత్సం వల్ల ఉత్పన్నమయిన సమస్యలను పరిష్కరించటంలో భారత ప్రభుత్వానికి సహాయం చేసేందుకు ఐ. రా. స సిద్ధంగా వుందని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి పంపిన సందేశంలో ఐ. రా. స ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్థీమ్ తెలియ చేశారు.

'మీదేశంలోని ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో మరో తుపాను సంభవించిందన్న వార్త విని నేను ఎంతగానో వ్యధ చెందాను. మరో ప్రకృతి వైపరీత్యం వల్ల పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టానికి, ఆస్తి నష్టానికి గురైన భారత ప్రజలకు, మీకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను' అని వాల్థీమ్ తన సందేశంలో పేర్కొన్నారు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షుని సంతాపం

ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన పెను తుపానులో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తూ పశ్చిమ జర్మనీ అధ్యక్షులు వాల్టర్‌షీర్ నేడు రాష్ట్రపతికి ఒక సందేశం పంపారు.

పాకిస్తాన్ అధ్యక్షుని సంతాప సందేశం

ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో సంభవించిన తుపానులలో ప్రాణ నష్టంవల్ల ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ పాకిస్తాన్ అధ్యక్షులు ఫజల్ ఇలాహీ చౌదరి భారత రాష్ట్రపతికి ఒక సందేశం పంపినట్లు పాక్ రేడియో తెలియ చేసింది.

పాకిస్తాన్ చీఫ్ మార్షల్‌లా అడ్మిని స్ట్రేటర్ జనరల్ జియావుల్ హక్ కూడా ప్రధాని శ్రీ మొరార్జీకి సంతాప సందేశం పంపారు.

బ్రిటిష్ ప్రధాని సంతాపం

బ్రిటన్ ప్రధాన మంత్రి జేమ్సు కాలగాన్ నేడు శ్రీ మొరార్జీ దేశాయ్‌కి టెలిఫోన్‌చేసి దక్షిణ భారతదేశంలో సంభవించిన తుపాను ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించటంపట్ల ప్రగాఢ సంతాపాన్ని వెల్లడించారు.

తుపాన్ బాధితుల సహాయ కార్యక్రమాలకు సహాయ పడేందుకు ఆయన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

అమెరికా రాయబారిచే 25 వేల డాలర్ల విరాళం అందజేత

ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో తుపాను బాధితుల సహాయార్థం 25 వేల డాలర్ల చెక్కును భారతలోని అమెరికా రాయబారి రాబర్ట్ యఫ్. గోహెన్ అందచేశారు.

బంగ్లాదేశ్ సంసిద్ధత

వందమంది సభ్యులుగల వైద్య బృందాన్ని, తుపాన్‌కు గురయిన ప్రాంతాలలో ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు అయిదు వేల అత్యవసర వైద్య యూనిట్లు పంపేందుకు బంగ్లాదేశ్ సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు యిక్కడి అధికార వర్గాలు తెలిపాయి.

మైలవరం సమితిలో 84 వేల ఎకరాలలో పంటలకు నష్టం

25 వేల ఇళ్ళు నేలమట్టం; 15 మంది మృతి

మైలవరం, నవంబరు 24

ఇటీవల సంభవించిన పెను తుపాను వల్ల కృష్ణాజిల్లా మైలవరం సమితిలో 84 వేల ఎకరాలలో పంటలు పూర్తిగా ధ్వంసమై పోయాయి.

సమితిలోని వివిధ గ్రామాలలో దాదాపు 25 వేల గృహాలు నేలమట్టమై పోయాయి. మూలపాడు, ఇబ్రహీంపట్నం, రామచంద్రపురం గ్రామాలలో 15 మంది మృతి చెందారు.

14700 ఎకరాలలో వరిపంట, 34 వేల ఎకరాలలో జొన్న, 3 వేల ఎకరాలలో కంది, 4 వేల ఎకరాలలో వర్జీనియా పొగాకు, 1100 ఎకరాలలో కూరగాయలు, 4 వేల ఎకరాలలో మామిడి తోటలు, 600 ఎకరాలలో నిమ్మ, బత్తాయి తోటలలో పంటలకు పూర్తినష్టం సంభవించింది.

ప్రభుత్వం తక్షణమే పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలను ఆదుకోవలసిందిగా మైలవరం బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి.హెచ్ కోటేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మైలవరంలో దొంగలబెడద

ఇదిలా వుండగా మైలవరంలో 19 వ తేదీ నుండి దొంగలబెడద ఎక్కువయింది.

ఒక వైపున తుపానుకు నష్టపోయి ప్రజలు బాధపడుతుండగా దొంగలబెడదకు మైలవరం ప్రజలు రాత్రులు నిద్రపోకుండా అనేకఇబ్బందులకు గురవుతున్నారు.

గన్నవరం తాలూకాలో

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకాలో తుపాను, వరదలవల్ల అపార నష్టం సంభవించింది.

తాలూకాలోని అనేక గ్రామాలలో తాటాకులు, మట్టి గోడలతో నిర్మించిన దాదాపు సగం ఇళ్ళు నేలమట్టమయ్యాయి. మిగిలిన ఇళ్ళకు కూడా అనేకవిధాలా నష్టం జరిగింది. అనేకచోట్ల రేకుల ఇళ్ళు, పెంకుటిళ్ళు, రాతి గోడలతోసహా పడిపోయాయి. గ్రామాలలో కరెంట్ స్తంభాలు,టెలిఫోన్ స్తంభాలు, చెట్లు కూలిపోయ

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం చెబుతున్న రాష్ట్ర గవర్నర్ 'శ్రీమతి కొరదాముఖర్జీ' ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు, ప్రభృతులు

దివిసీమకు ముంచుకొస్తున్న ముప్పు కలరా

సహాయ కార్యక్రమాలను ఉధృతం చేసేందుకు తక్షణం సైన్యాన్ని రప్పించాలని ఉప్పెనకు గురైన ప్రాంతాలలో పర్యటించిన రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

అవనిగడ్డ, నవంబరు 23

ఇటీవల కాలంలో కనివిని ఎరుగనంత భీకర రూపంలో వాయువు, వరుణుడు కలిసికట్టై అనేక ప్రాంతాలను కబళించి, వేలాది ప్రజల హృదయ కుహరాలలో మృత్యు రాక్షసి వికటాట్టహాసం చేసిన గత శనివారం తుపానులో తప్పించుకొని, చెట్టుకొకరు, పుట్టకొకరుఅయి మరుభూమిగా మారిన కృష్ణా జిల్లా దివిసీమను కబళించేందుకు మరో రక్కసి - కలరా చేరులు చాస్తూంది.

తుపాను భీభత్సం జరిగి నేటికి నాలుగు రోజులైనా, వేలసంఖ్యలో మానవుల, పశువుల మృతదేహాలు గుట్టలు గుట్టలుగా ఎక్కడి కక్కడే పడి వున్నాయి. ఈ కళేబరాలు ఉబ్బి వాటినుండి వస్తున్న దుర్గంధంతో వాతావరణం, నీరు కలుషిత మవుతున్నాయి.

నాలుగురోజులు గడిచిపోవడంలో ఈ కళేబరాలు పూర్తిగా చెడిపోయి వెలికితీయడం చాలా కష్టసాధ్యమయిన పనిగా పరిణమించింది.

15 మంది మృతి

ఈ ప్రాంతాలలో యిప్పటికే "కలరా" సోకిన లక్షణాలు కన్పించాయి. మృత్యు కౌగిలినుండి కొద్దిలో తప్పించుకుని తలదాచుకొనేందుకు నాగాయలంక వచ్చిన వారిలో యిప్పటికే 15 మందిదాకా మరణించారని తెలిసింది. అనేకమందికి "గాస్ట్రోఎంట్రిటిస్" సోకింది. ఈప్రమాదాన్ని తక్షణం గుర్తించి తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనట్లయితే కలరా విజృంభించి పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉంటుందో ఊహించలేం.

తుపానువల్ల సంభవించిన ప్రాణ నష్టాలను పరిశీలించి బాధలకు గురయిన ప్రజలను పరామర్శించేందుకు, సహాయక కార్యక్రమాలను పరిశీలించేందుకు నేడు దివితాలూకాలో పర్యటించిన రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల నాయకుల బృందం పై అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

ఉవ్వెత్తున ఎగిసిన సాగరకెరటాల విరుజణలో, తలిదండ్రులను పోగొట్టుకున్నవారు, తోడబుట్టినవారిని, పిల్లలనుపోగొట్టుకున్నవారు సర్వస్వం కోల్పోయిన వారు కష్టాలను కన్నీటి గాథలను గోడు, గోడున వినిపిస్తూ ఈ నాయకులకు చెప్పుకున్నారు.

ఈ బృందంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గసభ్యులు, రైతుసంఘ అధ్యక్షులు, శ్రీ వై. వి. కృష్ణారావు (యం. యల్. సి.) రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు, కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గసభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు శ్రీ పోంగ్రు సుద్రారావు, ప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి, ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. ఎస్. ఎల్. అంజనేయ శాస్త్రి, సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు విజయవాడలోని జనతా హాస్పిటల్ డాక్టర్ శ్రీ వి. వి. ఎస్. రాజు, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ దొడ్డ దేవసుందరం, జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. కిషోర్ దాసు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దోనెపూడి దత్తు ప్రభృతులు వున్నారు.

ఈ బృందం అవనిగడ్డ, నాగాయలంక లలో నిర్వాసితులను కలుసుకొని పరామర్శించింది. అవనిగడ్డ, నాగాయలంక మధ్య ఉప్పెనకు గురైన ధావదేవపల్లి వెళ్ళే రోడ్డులో మృత శేషాల సంఖ్య, భరించలేని దుర్గంధం సహిస్తూ వెళ్ళ గలిగినంత దూరం, గ్రామం బొయేసరికి దరుపెట్టి ప్రకృతి విలయతాండవాన్ని ప్రత్యక్షంగా చూడవలసివచ్చింది. అవనిగడ్డ-కోడూరు రోడ్డు ప్రక్కన కూడా సంపులుగా, శిథిలాలుఉన్నాయి. కళేబరాలు భయంకరంగా కన్పించాయి.

ఈ ఉప్పెనకు గురైన గ్రామాలలో నాలుగు రోజులు గడిచినప్పటికీ యింతవరకు ఎవరూ లయిను పెట్టిన జాడ లేదు. వేలాది కళేబరాలు ఎక్కడి కక్కడే వున్నాయి.

ఆరుబయట రోగికి సెలైన్

నాగాయలంక, అవనిగడ్డలలో నిర్వాసితులకు ఎక్కడా ఎవరూ జానెడు చోటు చూపించినట్లు కనిపించడం లేదు. అంతా అయోమయంగా గుంపులు గుంపులుగా అటూఇటూ తిరుగుతూ కన్పించారు. ఒకచోట మాత్రం ఒక పందిట్లో ఒక మైకు వుంది. అక్కడ నుండి అధికారులు ఏవో సూచన లిస్తున్నారు.

తల దాచుకొనడానికి ఎక్కడా ఒక్కపంచైనా, షామియానా అయినా లేనిచోట యిక వైద్యసౌకర్యం సక్రమంగా లభిస్తుందని ఎలా ఆశించగలం? ఈ ప్రజలను కలరా వంటి మరణాంతకమైన వ్యాధుల ముప్పు నుండి తప్పించాలని నాగాయలంకలో సుమారు 10 మంది డాక్టర్లు ఒక బృందంగా వైద్య సహాయం చేయ పూనుకున్నారు. కానీ అందుకు తగిన సౌకర్యాలు లేవు. మందులు లేవు. కలరా నిరోధక "వాక్సిన్" లు తగినన్ని లేవు. నాలుగువేల మందికి సరిపోయే మందును ఎనిమిది వేలమందికి సర్దారు. అయిపోయింది. ఇంకా కనీసం 20 వేల మందికి తక్షణం ఈ వాక్సిన్ అవసరం. అసలు ఈ ప్రాంతమంతా వాక్సినేషన్లు చేయడం తప్పనిసరి. కాని ఏం చేయగలం? రెవిన్యూ అధికారులు డాక్టర్లకు మందులు సరఫరా చేయలేక డబ్బు యిస్తామన్నారట.

ఈరోజు ఇండియను మెడికల్ అసోసియేషను ప్రతినిధి వర్గమొకటి ఈ ప్రాంతాలను సందర్శించి 5 వేల మందికి సరిపోయే ఈ వాక్సినేషను మందులను విరాళంగా యిచ్చింది.

"గాస్ట్రో ఎంట్రిటిస్టు" వ్యాధిసోకిన ఒక వ్యక్తిని నాగాయలంక పంచాయితీ కార్యాలయంలో బయట పడుకోబెట్టి సెలైను ఎక్కిస్తున్నారు. దీనినిబట్టి వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయో! ఈ వ్యాధి విస్తృతంగా వ్యాపించే అవకాశాలను కూడా ఊహించవచ్చు.

మృత్యు కెరటాల కబంధ హస్తాలనుండి బయటపడి కట్టుబట్టలతో అవనిగడ్డ నాగాయలంక వచ్చిన వారికి నిలువనీడ, గుప్పెడు మెతుకులతో పాటు బట్టల సమస్య కూడా మరో ప్రధానమయిన సమస్యగా తయారైంది.

కృష్ణాజిల్లాలో సహాయక కార్యక్రమాలను సమన్వయ పరచి పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంపిన కమిషనర్ శ్రీ ఎ. సుబ్రహ్మణ్యంను కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కలుసుకున్నారు.

కలరా వ్యాధి వ్యాపిస్తున్న దృష్ట్యా తుపానును జలినదాటుకాక మిగిలిన వారినైనా రక్షించుకొనేందుకు, తక్షణంతుపాను, ఉప్పెనకు గురైన గ్రామాలన్నింటిలో మృత దేహాలను తీసివేసి దహనం చేసే బాధ్యత సైన్యానికి అప్పగించాలని ఈ నాయకులు సూచించారు.

సివిల్, రిజర్వు పోలీసు అధికారులతో ప్రస్తుతం జరుగుతున్న విధంగానే ఈ కళేబరాలను తొలగించే కార్యక్రమం కొనసాగితే యింకా చాలారోజులుపట్టుతుందని; పెట్రోలు, కిరోసిన్‌లో ఎక్కడికక్కడ శవాలను వెలికి తీసి తగుల బెట్టించాలని, లేకపోతే ఈలోగా పరిస్థితి మరింత విషాదకరంగా పరిణమిస్తుందని చెప్పారు.

నిన్నటి నుండే శవాలను తొలగించే కార్యక్రమం చేపట్టాడుని, రేపటికానీ అసలు ఉప్పెన ముంపుకు గురైన గ్రామాలలోకి ప్రవేశించడం సాధ్యం కాదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఈ విషయంలో సైన్యం సహాయాన్ని తాము కోరామని ఆయన తెలిపారు.

నిర్వాసితులను దూరప్రాంతాలకు, లేదా తిరిగి తుపానుకి గురైన స్వగ్రామాలకు వెళ్ళమని ప్రతిపాదించడంతో ఈ ప్రాంతాలలో చిన్న చిన్న శరణార్థుల శిబిరాలు నెలకొల్పి అక్కడి పంచాని కమ్యూనిస్టు నాయకులు సూచించారు.

అయితే దీనిని నాగాయలంక, అవనిగడ్డలలో ఎడ్చిన కొలదీ పుంపుసంగా వారి కరుణ కాలుష్యం, వ్యాధుల వ్యాప్తిపట్ల ఇతర ప్రాంతాలకు తరలించాలని భావిస్తున్నామని, దానిస్వగ్రామాలకు పంపే ప్రసక్తే లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఇంతవరకు సహాయక కార్యక్రమాలకు ఒక రూపమంటూ ఏర్పడలేదు. అనేకపాలనా సంబంధమైన అడ్డంకులతో తటపటాయిస్తున్నారు. సహాయక కార్యక్రమాలను ఉధృతం చేసి చురుకుగా సాగించకపోతే మిగిలిన ప్రజలను కూడా కాపాడడం కష్టసాధ్యమవుతుందని కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల నాయకులు భయాందోళనలను వ్యక్తంచేశారు.

తుపాను బాధితుల సహాయ కార్యక్రమాలకై అఖిలపక్ష కమిటీ

బందరు, నవంబరు 23

తుపాను బాధితుల సహాయ కార్యక్రమాలు సక్రమంగా జరిగేటట్లు చూచుటకు డా॥ కుప్పా వెంకట్రామశాస్త్రిని కన్వీనర్‌గా నేడిక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశం ఎన్నుకొన్నది.

బందరు టవున్ హాలులో శుక్రవారం సాయంత్రం డా॥ వెంకట్రామశాస్త్రి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ, కాంగ్రెసు, జనతాపార్టీ, కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) ఇతర ప్రజా సంఘాల, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీయుతులు మోదుమూడి శ్రీహరిరావు, తూమాటి బాల కోటేశ్వరరావు, బూరగడ్డ నిరంజనరావు, పెదకింగు లక్ష్మణరావు, గోవాడ నిరీక్షణరావు, చిలకా అంజనేయులు, రాజాబుల లక్ష్మయ్య, నాయుడు నాగేశ్వరరావు, రామినేని పిచ్చయ్య, చేమూరి నారాయణరావు ప్రభృతులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొన్న చర్యలు మందకొడిగా సాగుతున్నాయని అసంతృప్తిని వ్యక్తం చేశారు.

అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం

బందరులో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మందకొడిగా సాగుతున్నాయి. మృతుల శవాలు యింకా ఎక్కడివి అక్కడే వున్నాయి.

అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఏర్పడింది వాంతులు, విరేచనాలతో బాధ పడుతున్నవారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పిస్తున్నారు.

శిబిరాల్లో వుంచిన తుపాను బాధితులకు భోజన ఏర్పాట్లు, సరిగాలేవని, కట్టుకొనడానికి బట్టలులేవని చెబుతున్నారు.

నోబుల్‌కాలేజి సిబ్బంది ఒకరోజు వేతనం విరాళం

తుపాను బాధితులకు విరాళంగా ఒకరోజు వేతనాన్ని ఇవ్వడానికి నేడిక్కడ సమావేశమయిన నోబుల్ కాలేజి అధ్యాపకులు, అధ్యాపకేతరసిబ్బంది నిర్ణయించారు.

20లక్షల డోసుల కలరా వాక్సిన్ శ్రీ శ్రావణ్‌కుమార్ ప్రకటన

రేపల్లె, నవంబరు 23

హైదరాబాదు నుండి 15 మంది గల వైద్యుల బృందం 20 లక్షల డోసుల డబోరియా, కలరా నిరోధక వాక్సిన్‌లు బ్లీచింగ్ పౌడరు తెస్తున్నారని, వెంటనే జిల్లాలో అన్ని ప్రాంతాలకు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంపిన శ్రీ శ్రావణ్‌కుమార్ రేపల్లెలో తెలిపారు.

వాక్సిన్‌ను జిల్లాలో అన్ని ప్రాంతాలకు పంపిణీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

26 వ తేదీవరకు కె.బి.ఎన్.కాలేజి మూసివేత

విజయవాడ, నవంబర్ 23

తుపాను మూలకంగా స్థానిక కె.బి.ఎన్ కళాశాలభవనాలు, హాస్టళ్లు పనిచేయడం జరిగిన నష్టంపను క్లాసులుపెట్టడానికి వీల్లేని పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 26వ తేదీ వరకు కాలేజి మూసివేయవలసివస్తుందని కాలేజి ప్రిన్సిపాల్ ఒకప్రకటనలో తెలిపారు.

28వ తేదీనుండి షిఫ్టు పద్ధతిపై ఉదయం 8 గంటలనుండి డిగ్రీ తరగతులు, సాయంత్రం 1 గంట నుండి ఇంటర్ మీడియట్ తరగతులు నిర్వహించబడతాయని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆంధ్రా ఫిల్మ్‌ఛాంబర్ విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 23

విజయవాడ ఆంధ్రా ఫిల్మ్‌ఛాంబర్ అఫ్ కామర్స్ అత్యవసర సమావేశం నేడిక్కడ జరిగింది. తుపాను బాధితులకు సానుభూతిని తెలియచేసింది. ఫిల్మ్ నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్సు తుపాను బాధితుల సహాయక నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ డ్రైవర్ల సభ వాయిదా

విజయవాడ, నవంబరు 23

తుపాను కారణంగా విజయవాడతో జరగవలసిన రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సమాఖ్య సభ వాయిదావేసినట్లు అభ్యర్థనసంఘ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు ఒకప్రకటనలో తెలియజేశారు.

గ్రామీణ క్రీడా పోటీలు వాయిదా

విజయవాడ, నవంబరు 23

నవంబరు 24 నుండి ప్రారంభం కావలసిన అఖిల భారత గ్రామీణ క్రీడా పోటీలు తుపాను కారణంగా వాయిదా పడ్డాయి.

ఇంకా జలాశయాలుగావున్న రేపల్లె, బాపట్ల పొన్నూరు, తెనాలి తాలూకాల గ్రామాలు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

గుంటూరు, నవంబరు 22

గత శనివారం సంభవించిన పెనుతుపానువల్ల గుంటూరుజిల్లా బాపట్ల, పొన్నూరు, రేపల్లె, తెనాలి, మంగళగిరి, నరసరావుపేట తాలూకాలలో పందలాది మంది చనిపోగా కోట్లాది రూపాయల ఆస్తి, పంటల నష్టం సంభవించింది.

ఈ నష్టాలనుండి తిరిగి గ్రామాలు కోలుకునేందుకు ఎంతకాలం పడుతుందో చెప్పటం కష్టం.

జిల్లాలో చనిపోయినవారి సంఖ్య 1000కి దాటిందని జిల్లా కలెక్టరు శ్రీ కమలనాథన్ తెలిపారు

రేపల్లె,బాపట్ల,పొన్నూరు,తెనాలి తాలూకాలలోనున్న గ్రామాలు యిప్పటికికూడా నీటిలో మునిగిపోయివున్నాయి ఈ గ్రామాలలో యింతమంది ఎటువంటి సంబంధాలు లేవు.

ఈ తాలూకాలలో తుపాను విభత్సానికి గురికాని గ్రామం, దెబ్బతినని ఇల్లుంటూ లేదు ఒకరో ఇద్దరో చనిపోని గ్రామమంటూలేదు ఇక పశువుల సంగతి చెప్పనవసరమేలేదు ప్రతి గ్రామం శివార్లలో బప్పలుగా పడవేసిన జంతు కళేబరాలు పుళ్లిపోయి దుర్గంధ భూయిష్టమై వున్నాయి

ఏ గ్రామంలో చూసినా పూరిపాకల మీద కప్పులు ఎగిరిపోయి కనిపించాయి అన్ని పూరిపాకలు దాదాపు కూలిపోయాయి. ఇటుకలతోకట్టిన గోడలు, పెంకులతో కట్టుకున్న యిళ్ళు, సైతం తుపానుగాలి ధాటికి పడిపోయాయి లక్షలాది ఎకరాలలో పైర్లు నీటిలో మునిగి పోయివున్నాయి కోసిన వరి పైరు నీటి మీద తేలియాడుతున్నది కోసి కుప్పలు వేసినప్పటికి కూడా కొన్నిచోట్ల కొట్టుకుపోయింది తడిసి, నీటిలో తేలుతున్న దానిలో కొంత భాగాన్ని అయినా దక్కించుకునేందుకు రోడ్లపై ఆరవేసుకుంటున్నారు.

ప్రత్తి, మిర్చి, పొగాకు, అరటి, పసుపు, తమలపాకుల తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

అలాగే ఈ తాలూకాలలో ఏర్పాటు చేసిన చిన్న పరిశ్రమలు, బందరుసారి ఫ్యాక్టరీలు, రైసుమిల్లులు, కోళ్ళఫారాలు నష్టానికి గురయ్యాయి.

వరద ముంపు వచ్చి కొన్ని గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోగా యిళ్ళు కూలిపోయి కొన్ని కుటుంబాలు సజీవ సమాధిఅయ్యాయి.

గుంటూరు సమీపంలోని నారాకోడూరు గ్రామంలోనే ముగ్గురు పిల్లలు చనిపోయారు.

చేబ్రోలులో ఇళ్ళు కూలి ఒక కుటుంబంతోసహా తొమ్మిది మంది చనిపోయారు

రహదారి కిరువైపులగల బ్రహ్మాండమయిన చెట్లు కూకటివేళ్ళతోసహా కూలిపోయి రవాణాకు అటంకంగా తయారయ్యాయి వీటిని మరరంపాలద్వారా కోసి నిన్న బిల్లాలోని ప్రధాన ఎట్టణాల మధ్య కొంతవరకు రవాణా సౌకర్యాలను పునరుద్ధరించడం జరిగింది అయితే యీ కార్యక్రమం యింకా పూర్తికాలేదు.

సరరూప రాక్షసులు

తుపాను భీభత్సం నుండి ప్రజలు ఇంకా తెప్పరిల్లక తీవ్రమయిన యిబ్బందులను ఎదుర్కొంటుండగా మరోవైపున గ్రామాలలో విద్యుత్. కిరోసిన్ తదితర నిత్యావసర సరకులకు కొరత ఏర్పడింది.

ఈ ఎరిస్థితిని ఆసరాగా తీసుకొని నరరూప రాక్షసుల వంటి చీకటివ్యాపారు వ్యాపారులు సరకుల ధర విపరీతంగా పెంచివేసి డబ్బు చేసుకోవాలనుకుంటున్నారు.

ఇండ్లకప్పులపై

ఇప్పటికి నీటిలో మునిగి, బయట ప్రపంచంతో సంబంధాలు లేని చేబ్రోలు సమీపంలోని కారంపూడిపాడు మాలపల్లెలో ఒకే యింటిలో 11 మంది చనిపోయారు.

ఈ గ్రామానికి హెలికాప్టరు ద్వారా, నడవలద్వారా ఆహార పదార్థాలను అందచేస్తున్నారు.

అలాగే ఇక్కడకు చేరువలోనే వున్న ముట్లూరు గ్రామంకూడ నీటి మధ్యలో చిన్న ద్వీపం మాదిరిగా కనిపించింది

మునుపల్లె హరిజనులకు నిర్మించిన యిళ్ళ స్లాబ్‌లు ఎగుళ్ళిచ్చాయి ప్రస్తుతానికి కొంత రక్షణ వున్నప్పటికి ఏ క్షణం ఏమి జరుగుతుందనే భయంతో యీ పల్లె ప్రజలు కాలం గడుపుతున్నారు.

పన్నుల తాడిపర్రు గ్రామంలో గట్టి యిళ్ళు మినహా మిగతావన్నీ కూలిపోయాయి.

పొన్నూరు - నిడుబ్రోలులలో ఆర్. టి. సి. బస్సుస్టాండ్‌తో సహా అనేక ఇళ్ళు పడిపోయాయి. ఒక్క పట్టణంలోనే 55 మంది చనిపోయారు

చనిపోయిన వారిలో ఆర్. టి సి లో పనిచేసే ఒక కార్మికుని కుటుంబ సభ్యులు ముగ్గురు వున్నారు.

పొన్నూరుకు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వేసిన తమల పాకుల తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

పట్టణంలోని కాలేజీ, హైస్కూల్ భవనాలు కూలిపోయాయి.

ఆర్. టి సి. డిపో ప్రాంతంలో 10 మంది, తెలగపాలెంలో 8 మంది, కస్కూరు రోడ్డు వద్ద 8 మంది, పాత పొన్నూరులో ఆరుగురు, నిడుబ్రోలులో 25 మంది చనిపోయారు.

వీరుగాక మరికొంతమంది తుంగభద్ర కెనాల్‌గా పిలిచే డ్రైనేజ్ కెనాల్‌లో కొట్టుకు పోయారు. చనిపోయిన పశువుల సంఖ్య, కాలువలో కొట్టుకు పోయిన పశువుల సంఖ్య లెక్కేలేదు.

చర్చీలుకూలి 143 మంది మృతి

పొన్నూరుకు సమీపంలోని ఉప్పయ గూడెం, బాపట్ల తాలూకా కొమరిగ్రామాలలో రెండు చర్చీలుకూలి పోయి అందులో తలదాచుకున్న 143 మంది చనిపోయారు

కొమరి చర్చిలో 110 మంది చనిపోగా, ఉప్పాయి గూడెం చర్చిలో 33 మంది చనిపోయారు

అలాగే పొన్నూరు సమితి గ్రామాలైన ములకుర్రులో 16 మంది, చింతలపూడిలో 22 మంది ఇటికలపాడులో 24 మంది, కస్కూరులో ముగ్గురు చనిపోయారు.

పొన్నూరు-బాపట్ల మార్గంలో పెద్ద పెద్ద చింతచెట్లు కూలిపోయి కీకారణ్యం మాదిరిగా తయారైంది. నిన్న ఈ చెట్లను తొలగించేంతవరకు బాపట్లలో ఎటువంటిసంబంధం లేకుండా పోయింది

తుపాన్‌కు దెబ్బతిన్న రైలుపేట, వీవర్స్ కాలనీ ప్రజలకు శ్రీ జలార్‌ఖాన్ శ్రీ బుర్రా సాంబయ్యల ద్వారా బియ్యం, అన్నం తదితరమైన వాటిని అందజేశారు.

పొన్నూరు తాలూకా కమ్యూనిస్టు సమితి తాలూకాలో సంభవించిన నష్టాల వివరాలను తహశీల్‌దారుకు అందజేసి త్వరితంగా సహాయ కార్యక్రమాలను చేపట్టాలని కోరాడు.

రేపల్లె తాలూకాలో

నాలుగు రోజులపాటు బయట ప్రపంచంతో ఎటువంటి సంబంధాలు లేక అపారనష్టం సంభవించి వుంటుందని భావించిన రేపల్లెలో 84 మంది చనిపోయినట్లు అధికారులు తెలియచేశారు పొన్నూరు, రేపల్లె మధ్య పడిపోయిన చెట్లను నిన్ననే తొలగించి రేపల్లెకు బస్సు రవాణా సౌకర్యాలను కలుగ చేశారు.

రేపల్లె పట్టణంలో ఒకే కుటుంబంలోని ఐదుగురు సభ్యులతో సహా 12 మంది చనిపోయారు.

కొత్తపాలెంలోకి నీరు ప్రవేశించినప్పటికి అనేక మంది పెద్ద భవనాలపైకి ఎక్కి ప్రాణాలు రక్షించుకున్నారు. ఈ గ్రామంలో 8 మంది చనిపోయారు.

కొత్తపాలెం తీరంవద్ద శాళ్ళతో కట్టివేసిన పడవలు తుపాన్ గాలికి అటుఇటు కొట్టుకుని పగిలిపోయాయి.

నిజాం పట్నంలోకూడ ప్రజలు ఇండ్ల కప్పులపై కిటికీ-ప్రాణాలురక్షించుకున్నారు.

తీరంవద్ద అనేక మర పడవలు, నాటు పడవలు కొట్టుకుపోయాయి.

తాలూకాలోని 50 వేల ఎకరాల్లో వరి పంట పూర్తిగా నీటపాలైంది.

కోసి కుప్పలు వేసిన మరో 25 వేల ఎకరాలలో పంట దెబ్బతిన్నందున ఎకరాకు 10 బస్తాలకు మించిరాలేదు.

తాలూకాలో మొత్తం 50 వేల పూరి అంచనావేసి నష్టపరిహారం చెల్లించాలి.

రైతాంగానికి ఉదారంగా రుణ సౌకర్యం ఎదువులు, విత్తనాలు అందించాలి. సాధారణ కార్యకలాపాల పునరుద్ధరణకై పారిశ్రామికవేత్తలకు ఉదారంగా రుణాలివ్వాలి. ఆర్థిక సహాయ సంస్థలకు ఆదేశమివ్వాలి.

రెవిన్యూ బకాయిలు వసూళ్ళు, వివిధ సంస్థలకిచ్చిన రుణాలు వెంటనే వాయిదా వేయాలి. బాధిత ప్రాంతాలకు వెంటనే రెమిషను ప్రకటించాలి,

దారప్రభుత్వం పరిస్థితి తీవ్రతనుబట్టి తగినసాయం అందించాలి.

అన్ని రాజకీయపార్టీలూ విభేదాలను విస్మరించి సమైక్యంగా బాధితులను ఆదుకోవాలి.

నీలాయిపల్లె హరిజనుల భూస్వాముల దౌర్జన్యం

అనిపాబాద్, నవంబరు

అనిపాబాద్ తాలూకా నీలాయిపల్లె గ్రామంలో హరిజనులు గత 30 సంవత్సరాలుగా తాండూరు జాగీరుదారు భూమిని కౌలుకుచేస్తూ పూరిగుడిసెలు వేసుకొని జాగీర్దార్లకు, జాగీర్దార్లకు వెట్టిచాకిరీచేస్తున్నారు

కౌలుదార్లకు 38ఇ పట్టా సర్టిఫికెట్లు భూస్వాములు, ఎట్వారి కలిసి హరిజన కౌలుదార్లకు పంచకుండా చేశారు. సర్టిఫికెట్ వున్నవారికి అధికారులు భూములను చూపటంలేదు. ఈ విషయాన్ని హరిజనులు తాశీల్దార్, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్ళారు.

దీనితో రెచ్చిపోయినజాగీర్‌దార్ కిష్టయ్య మల్లయ్య అనే హరిజనులను విపరీతంగా కొట్టటం జరిగింది హరిజనులను ఇబ్బందులకు గురిచేసేందుకు తమ తిప్పలన్నారు.

కమ్యూనిస్టుపార్టీ హరిజనులకు అండగా నిలబడటంతో భూస్వాములు, గూండాలు సమీకరించి గ్రూపులుకడుతున్నారు.

హరిజనులకు తక్షణమే ఇండ్లస్థలాలు అప్పగించాలని, 38 ఇండ్ల పట్టా సర్టిఫికెట్ దొరికిన వారికి భూములను ఇప్పించాలని తాలూకా కమ్యూనిస్టుసమితి ఒక ప్రకటనద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

న్యూఢిల్లీ, నవంబరు

దేశంలో "సబ్‌మెరిన్లు" వృద్ధికి విదేశీ సహకారం పొందే విషయంపై యిప్పటికీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చేయలేదు రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నిన్న లోక్‌సభలో తెలియజేశారు.

నిజాంపట్నాన్ని నిప్పుల ఉప్పెన కమ్మిన రాత్రి!

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

గుంటూరు, నవంబరు 23

రేపల్లె తాలూకా నిజాంపట్నంలో 18 చిన్న చిన్న గ్రామాలను నిప్పుల ఉప్పెన ఒక్కుమ్మడిగా చుట్టుముట్టి నప్పటికీ మృతులసంఖ్య మాత్రం 10కి మించలేదని తెలియవచ్చింది,

అయితే ఇప్పుడు ఆ ప్రాంతంలో బియ్యం దొరకడం లేదు. అమ్మకాలను రైస్‌మిల్లర్లు బంద్‌చేశారు. కిరోసిన్,నూనె, పప్పులెక్కడా ప్రజలకు లభించడం లేదు. అధికార్లనుండి ఎలాంటి సాయమూ లేదు.

మూడురోజులుగా బయట ప్రపంచంతో సంబంధాలు బంద్ అయిన ఈ గ్రామాలకు హైదరాబాద్ పత్రికా విలేకరుల బృందం ఈరోజు చేరింది. రోడ్ కమ్యూనికేషన్‌లు పునరుద్ధరింపబడంవల్ల ఇది సాధ్యమయింది.

అయితే ఇక్కడ పోలీస్ ఔట్‌పోస్ట్‌వద్ద అధికార్లుగాని, గ్రామసర్పంచ్ చదిలా పెద్దలుగాని దేన్నీ పట్టించుకోవటంలేదు. సాయంత్రం సీకటి పడక ముందు, 4-30 గంటల సమయానికే ప్రజలు చేతికి దొరికిన దాన్ని వండుకు తిని నిద్రకు ఉపక్రమిస్తున్నారు. ఎక్కడా గుక్కెడు మంచినీరు దొరకక ప్రజలు అల్లాడుతున్నారు. అక్కడక్కడ రైస్ మిల్లర్లు బియ్యం కొద్దిగా అమ్ముతున్నారుగాని కిలో ధర నాలుగైదు రూపాయలు దాటింది.

ఇది కాక రోడ్ల పక్కనా గట్లపైన ఎటుచూస్తే అటు పశువుల శవాలు గుట్టలు గుట్టలుగా పడి కుళ్లికంపు కొడుతున్నాయి. భయంకరమైన అంటు వ్యాధుల ప్రమాదం చాలా వుంది.

నిప్పుల ఉప్పెన కమ్ముకొచ్చిన రాత్రి

నిజాంపట్నం ప్రాంతంలో 18 గ్రామాలు సముద్ర తీరానికి రెండు మైళ్ళ దూరాన అక్కడక్కడ ఉంటాయి. అది (19వ తేదీ) ఉదయం 6 గంటలకే మబ్బుపట్టి, చిలికి చిలికి గాలివానఅయింది.

మధ్యాహ్నం 12 గంటల ప్రాంతాలకు ఉగ్రరూపం దాల్చిన తుపాను తారాస్థాయికి చేరింది ఆ తర్వాత అరగంట తెరిపినివ్వకుండా గ్రామస్థులు ఊపిరి పీల్చుకుని ఇళ్ళనుండి బయటకొచ్చారు. పిల్లా జెల్లా అందర్నీ తీసుకొని పెద్దలు మెట్టప్రాంతాలకు, నిజాంపట్నానికి చేరారు. నిజాం పట్నంలో కొన్ని వక్కాబిల్డింగులున్నాయి. గోకర్ణమఠం గ్రామంలోగోకర్ణేశ్వరస్వామి ఆలయం మనోహరమైన ప్రాంతం.

రాత్రి పది గంటలయింది. చెందమోలు ఆలయంలో తలదాచుకున్నారు. ఇంతలో దాదాపు రెండు మైళ్ళ దూరాన చిక్కని ఎర్రని నిప్పులు ఆకాశంలో కెగసినట్టు కనబడగా వారు నిర్విణ్ణులయ్యారు గడ్డివాములు ఇళ్ళు తగలబడుతున్నట్టు మంటలు కాలిపోతున్నాయి అది ఉప్పెన! అది బడబాగ్నిలా గుడిలోని వారి గుండెలు అవిసిపోయాయి అయితే ఆ ప్రాంతానికి ఉప్పెన రాకుండా చుట్టుప్రక్కలకుతిరిగింది. గుడిలో ఆ భయానకమైన రాత్రి గడిపి ఈ దృశ్యాన్ని కళ్ళారా చూసిన పొలకపూడి రంగారావు ఈ విషయం తెలిపారు

"పప్పు లేదు"....

రేపల్లె, నవంబరు 23

రేపల్లెలోని హోటళ్ళలో "పప్పు లేదు" అన్న బోర్డు చాలా ఆశ్చర్యం కల్గించింది "ఊళ్ళో పప్పులన్నీ మూడు రెట్లు రేటుకి అమ్ముతున్నారు. మేమేంచేస్తాం?" అని హోటలు యజ

పెనుగొండ ఏరియాలో సత్వర సహాయక చర్యలు

శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ విజ్ఞప్తి

పెనుగొండ, నవంబరు 23

తుఫాను తాకిడికి గురైన పెనుగొండ నియోజకవర్గంలో అరటి, చెరకు, పసుపు, వరిపంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే జరిగిన నష్టాన్ని పూర్తి అంచనా వేసి, రైతులను ఆదుకోవాలని శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఇక తేడేపల్లి శ్రీ వంకా సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ పరుచూరి అప్పారావు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపతిరాజు సుబ్బరాజు, శ్రీ మద్దాల వెంకటస్వామి పెనుగొండ నియోజకవర్గంలోని 18 గ్రామాలు తిరిగి, రైతులను కలుసుకొని జరిగిన నష్టాన్ని అడిగి తెలిసికొన్నారు.

ఈ ప్రకటనలో శ్రీ వంకా సత్యనారాయణ ఇంకా ఈవిధంగా తెలిపారు.

అరటి, చెరకు, పసుపు, కూరగాయ పంటలు వీపరీతంగా దెబ్బతినడమే గాకుండా, భూమిదున్న వరిపంట కొట్టుకొని పోవడము, ఇంకాలోయని వరిచేలు ఇంకా నీళ్ళలోనే మునిగివున్నాయని తెలిపారు.

గత సంవత్సరం సంభవించిన తుఫాను, అంతవృష్టి మూలంగా ఇప్పటికి తేరుకోకుండా వున్న రైతులు, ఇప్పటి తుఫానులో సంభవించిన మోరవిపత్తు నుండి పూర్తిగా తేరుకొనే పరిస్థితి అసలే కన్పించటం లేదు.

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ దెబ్బలో 75 శాతం మూలాలు అయిపోయిందని, పంట నష్టం 25 శాతం మేరకే వుంటుందని ప్రకటన చేశారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి వరైన పూర్తి సమాచారం అందనందుకే వారు అటువంటి ప్రకటన చేశారని భావిస్తున్నాను.

వాస్తవానికి ప్రాణ నష్టం తక్కువే అయినా పంటనష్టం చాలా ఎక్కువగా వుంది. జిల్లా అధికారులను వెంటనే అన్ని ప్రాంతాలకు పంపి, జరిగిన నష్టాన్ని గురించి పూర్తి అంచనా వేయించాల్సిందిగా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేస్తున్నాను.

నేను స్వయంగా పరిశీలించిన మేరకు 60 శాతం అరటి తోటలు (మొక్క తోటలు మినహా) పూర్తిగా కూలిపోయాయి. మిగిలిన 20 శాతం తోటలు గాలికి కదిలి పోవటం వల్ల నష్టాలు చేయవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వరిపంట 60 నుండి 70 శాతం ఇంకా చేతిమీదనే వున్నది. అధిక ఖర్చులు, పంట నష్టం మూలంగా రైతులకు 10 పైసలు పంట మాత్రమే దక్కుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రింద పేర్కొన్న చర్యలు తీసుకోవాల్సివుంది.

భూమిశిస్తు, ప్రభుత్వ బ్యాంకుల రుణాలు వాయిదా వేయాలి. అరటితోటలకు ఎకరానికి రెండు వస్తాలు అమ్మోనియా లేక నాలుగు వస్తాల హోనా అప్పుగా ఇవ్వాలి. రెండవ పంట దాన్యం అరుపుమళ్ళు పూర్తిగా పోయాయి గనుక, ప్రభుత్వం తక్షణమే విత్తనాలు, పుట్టగుమందులు పంపిణీ చేయాలి. రెమిషన్ పాతరూల్సు ప్రకారం గాక ఉదారంగా ఎకరానికి 10 వస్తాలు. అంతకులోపు పండినవరి చేలకు పూర్తి రిమిషన్ ఇవ్వాలి. మిగిలిన వరిచేలకు సగం రెమిషన్ ఇవ్వాలి. తీవ్రనష్టపోయిన చేనేత కార్మికులకు రిజర్వ్ ఆర్థిక పథకం క్రింద, డి.ఐ.ఆర్. పథకం క్రింద పరపతి సౌకర్యం ఎక్కువగా చేయాలి. రైతుల పరిస్థితిని అవకాశంగా తీసుకొని మిల్లు యజమానులు ధాన్యం తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారు గనుక, ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పరచి తడిసిన ధాన్యం సరైన ధరలకు కొనుగోలు చేయాలి.



దుర్గంధ భూయిష్ట వాతావరణంలో దివి సీమలో శవాలను ఒడ్డుకు లాగుతున్న దృశ్యం

కార్మికవర్గాన్ని ప్రభుత్వంతోపాటు యాజమాన్యాలు ఆదుకోవాలి

ఎ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కపర్దీ విజ్ఞప్తి:

సర్వాపురం, నవంబరు 24

కవీనినీ ఎరుగ నంతటి వీభత్సం జరిగిన యీ సందర్భంలో రెక్కాడితేగాని డొక్కాడని వ్యవసాయ, చేనేత, గీత, మత్స్య కార్మికులను, పారిశ్రామిక కార్మికులను అధుకోవలసిన ప్రధాన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదని, దానితోపాటు యాజమాన్యాలు కూడా కార్మికులను వివిధ రూపాల్లో ఆదుకొనక తప్పదని ఎ. పి. టి. యు. సి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. కపర్దీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నిర్బంధ పొదుపు చట్టం క్రింద మినహాయించిన మొత్తాలను కార్మికులకు విడుదల చేయటానికి యింతకంటే సమర్థనీయమైన, అవసరమయిన మరో సమయం వుండబోదని, ఈజిల్లాల కార్మికులను ఆమొత్తాలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

ఈ దురవస్థను అసరా చేసుకొని కల్పిత కొరత సృష్టించి, ధరలు పెంచే అధిక లాభార్జన ఎరుల ఆగడాలకు అవకాశం వుండకుండా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని కూడా శ్రీ కపర్దీ హెచ్చరించారు.

ప్రకటనలో యిలా వుంది :

'ఈ నెల 19,20 తేదీలలో సంభవించిన తుఫాను యీ తరంలో జీవిస్తున్న మహా వృద్ధులు కూడ కనీవినీ ఎరగనిదని చెబుతున్నారు. కడు భయానకమైన ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. గ్రామాలకు గ్రామాలు తుడిచి పెట్టుకుపోవడం, వేల సంఖ్యలో జనసమ్మర్దం సంభవించటం, వేల సంఖ్యలో ఇళ్ళు, పర్కోపాలు, ఫ్యాక్టరీ బిల్డింగులు కూలిపోవటం పూహలకందని విధంగా జరిగిపోయాయి. ఎంతమంది నిర్వాసితులయ్యారో ఊహించటం అసంభవంగావుంది. విజయవాడ వరిసరాలలో హైటెన్షన్ విద్యుత్ సరఫరా చేసేటప్పుడు కూడా కూలిపోయాయంటే, యీ తాకిడి మరింత హెచ్చుగా వున్నచోట్ల ఎంతటి మోరలు జరిగివుంటాయో చెప్పలేము.

చేరకపోటానికి సిద్ధంగా వున్న ఎందుకోల్పోయిన రైతాంగం దీనావస్థ, ఫలసాయం రాకపోగా పెట్టిన పెట్టుబడికూడా కోల్పోయిన రుణంగోరు పర్జనాలితం. ఆహార పంటలలో పాటు విలువయిన అరటి, చెరకు, పసుపు పంటలకు అపార నష్టం వాటిల్లింది.

ఇక పారిశ్రామిక కార్మికులు కూడా ఇప్పుడు కోల్పోయి, యిళ్ళలో వున్న ఆహార పదార్థాలు తడిసి పెట్టుకుపోయి, కట్టుబట్టలు, యితర సామానులు పోయి రకరకాలుగా యిబ్బందులకు గురయ్యారు. బిజాపుండి అన్నవరందాకా మొలలోతు నీళ్ళు నిలబడ్డాయంటే ఎరక భీభత్సం జరిగిందో ఊహించవచ్చు. నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు సముద్ర తీరాన వుండటంతో యీ దారుణానికి మరింతగా గురయ్యాయి, నెల్లూరు, అమ్మం, వరంగల్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలు కూడా అతి వృష్టివల్ల నష్టపడ్డాయని యిందువరకు వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

ఇంత భీభత్సం జరిగిన ఈ సందర్భంలో ప్రధానంగా ప్రభుత్వం ప్రజల నాదుకోవలసి వుంది. దానితోపాటు యాజమాన్యాలు కూడా కార్మికులకు ఉచిత సాయాన్ని అందచేయాలి. కొంత అడ్వాన్సుగా కూడా యిచ్చి చిన్న మొత్తాలలో వాయిదాలుగా తీసుకొనే ఏర్పాటు చేయాలి.

రైల్వే యాజమాన్యం కొంత మొత్తం ఉదితంగాను, కొంత మొత్తం అడ్వాన్సుగాను యివ్వడానికి పూనుకోవటం, ఆర్. టి. సి. వారు కూడా యిటువంటి సహాయాన్ని ప్రకటించటం హర్షదాయకం.

ఆర్. టి. సి యాజమాన్యానికి శ్రీ వంకా సత్యనారాయణ విజ్ఞప్తి

తుఫాను తాకిడికి గురైన ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖజిల్లాలకు చెందిన ఆర్. టి. సి. కార్మికుల కందరకు రైల్వే వారు కలిగించిన మేరకైనా కనీసం పాక్షం కలిగించటం ఉచితమని శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ఒక ప్రకటనలో ఆర్. టి. సి. యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

ప్రకటనలో యిలా వుంది;

తుఫాను తాకిడికి కొంపా, గోడూ, కోల్పోయిన వారిలో ఆర్. టి. సి కార్మికులు కూడా వున్నారు. నేను స్వయంగా చూసిన విశాఖపట్నం నుండి విజయవాడ వరకు గల అన్ని డిపోల కార్మికులు అవస్థలు గమనించాక, కృష్ణా, గుంటూరు, ప్రకాశం నెల్లూరు ప్రాంతాలవారి అవస్థలు మరింత దారుణంగా వుంటాయని భావిస్తున్నాను.

ఆర్. టి. సి. యాజమాన్యం తమ కార్మికులను యీ సంగతులలో ఆదుకోవలసిన అవసరాన్ని గుర్తించటం సంతోషం, గుర్తించి పొందిన సంతోషమైన ఎంప్లాయీస్ యూనియన్ వారు చెప్పిన ప్రకారం యాజమాన్యం ప్రతి కార్మికునకు రు. 60 ఉచితంగాను, రెండు నెలల మూలవేతనం అడ్వాన్సుగాను యివ్వటానికి జనరల్ మేనేజరు అంగీకరించినట్లు తెలిసింది. కాని, అది చాలదని వారు పేర్కొనారు. రైల్వేవారు యిచ్చిన రీతినే ఆర్. టి. సి. మేనేజమెంటుకూడా యివ్వటం ఉచితమని, వివిధ రకాలుగా ఆర్. టి. సి. కార్మికులకు జరిగిన నష్టం గమనిస్తే, యాజమాన్యం యిస్తామన్న సౌకర్యం తప్పక సంతృప్తి పరుచునదని భావిస్తున్నాను.

వైద్య బృందం

హైదరాబాద్, నవంబరు 24

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 95 మంది సభ్యులు గల వైద్య బృందం, ఇతర సిబ్బంది తుఫానుకు గురైన కలలా వ్యాపించిన ప్రాంతాల్లో వైద్యసహాయం చేసేందుకు ఈ రోజు తమలుదేరి వెళ్ళింది.

మహానగర నుండి 25 మంది డాక్టర్ల బృందం వైద్య సహాయం చేసేందుకు పట్టణ నష్టపడి. తుఫానుకు గురైన ప్రాంతాల్లో అవసరమైన వైద్య సహాయాన్ని అందజేసేందుకు హైదరాబాద్‌లోని ప్రముఖ డాక్టర్ల బృందం అమా ప్రాంతాలకు బయలుదేరి వెళుతుంది.

రాష్ట్రపతి

(1 వ పేజీ తరువాయి)

అయన కోరారు. ప్రస్తుతం 30 మంది డాక్టర్లు అక్కడ పనిచేస్తున్నారని, మరో 50 మంది డాక్టర్లు అక్కడకు చేరుకుంటున్నారని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలిపారు.

మృతదేహాల తొలగింపును తక్షణం కదలాలని రాష్ట్రపతి కోరారు. విజయవాడ నుండి 200 మందిని పిలిపించామని, యింకా ఎక్కువ మందిని పిలుస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

సైన్య సహాయం అనవసరం

మృతదేహాల తొలగింపుకు సైన్యాన్ని పిలిపించాలని కొన్ని పత్రికలు సంవాదకియాలు రాశాయని, రాష్ట్రపతి పేర్కొంటూ సైన్యాన్ని పిలిపించవలసిన అవసరంలేదని స్పష్టంచేశారు.

సైన్యంవస్తే వారిని చూడటం పరోక్ష సమస్య కాగలదన్నారు. శవాలు కళేబరాలు తొలగింపు పెద్ద సమస్యగా పరిణమించిందని అధికారులు వివరించారు. పెట్రోలుపోసి దగ్ధంచేసినా ఉబ్బిపోయిన కళేబరాలు పూర్తిగా దగ్ధంగావటంలేదని తెలిపారు.

ఎంత ఖర్చయినా సరుపుల కళేబరాలను తొలగించాలని రాష్ట్రపతి కోరారు. హైదరాబాద్ నుండి బుల్‌డోజర్లు తెప్పిస్తున్నట్లు వాటి సహాయంతో కళేబరాలను దూర ప్రాంతాలకు తరలించగలమని ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి శ్రీ పరసారెడ్డి వెల్లడించారు.

నెలరోజులపాటు భోజనం

తుఫాను బాధితులకు ఎనిమిది రోజులపాటు భోజనం పెట్టాలని రాష్ట్రపతి కోరారు. అదే విధంగా చేస్తున్నామని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

ఉప్పెనకు తుడుచుకు పెట్టుకుపోయిన గ్రామాలకు చెందిన నిర్వాసితులకు నెలరోజుపాటు భోజనాలు పెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రస్తుతపదిరోజులదాకా ముఖ్యమైనవని, తడుకుగా, సమన్వయం చేసుకుంటూ పని చేయాలని రాష్ట్రపతి అధికారులను ఆదేశించారు.

నిర్మించబడిన ఇళ్ళు సహాయం

సహాయం చేస్తామని పిలిచాలు ముందుకు వస్తున్నాయని రాష్ట్రపతి వెల్లడించారు. ఆహారము, వస్త్రాలు తమకు అవసరం లేదని ఆయన అన్నారు.

నిర్మించబడిన ఇళ్ళను పంచి సహాయం చేయవలసిందిగా యితరదేశాలను కోరాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సూచన చాలా బాగావున్నదని రాష్ట్రపతి అన్నారు.

భవనాల నిర్మాణం

తుఫానులు వచ్చినపుడు ప్రజలకు రక్షణగా వుండటానికి డి/వి సీమలో ప్రతి గ్రామంలోను ఒక భవనాన్ని నిర్మించవలసిందిగా రాష్ట్రపతి కోరారు.

ప్రతి గ్రామంలోను ఒక పెద్ద భవనాన్ని నిర్మించాలని నిర్ణయించామని 1978 నవంబరులోగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రాష్ట్రపతికి తెలియజేశారు.

డబ్బు సమస్యకాదని సహాయ కార్యక్రమాలకు ఎంతయినప్పటికి వ్యయపరచాలని అదే శాలివ్వినట్లు ముఖ్యమంత్రి ఆయనకు తెలిపారు.

అంబుజాక్షుడు ప్రారంభం గాకుండా తక్షణమే పటిష్టమయిన చర్యలు తీసుకోవటం ప్రధాన సమస్యఅని రాష్ట్రపతి అన్నారు, ప్రతి గ్రామానికి మంచినీరు సరఫరా చేయాలన్నారు.

నాలుగు మంచినీటి ట్యాంకర్లు అవసరిగిడ్డ వచ్చాయన్నారు. కాచిన నీరు త్రాగటానికి ప్రజలకు వంటచెరకు, పెట్రోలు పంపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రధానితో చర్చలు

న్యూఢిల్లీ వెళ్ళిన తర్వాత శనివారం సాయంత్రం ప్రధాన మంత్రితో రాష్ట్రపతి భవన్‌లో చర్చిస్తామన్నారు. ఇక్కడ పరిస్థితిని తెలియ చేస్తామన్నారు.

విదేశాల నుండి సహాయాన్ని స్వీకరించాలా, స్వీకరిస్తే ఏరూపంలో వుండాలన్నదీ చర్చిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు చేయవలసిన సహాయాన్ని గూర్చి చర్చిస్తామన్నారు. రేపు సాయంత్రం తమకు ఒక వివేదిక యివ్వాలని ముఖ్యమంత్రిని కోరారు, రోగ నిరోధక ఇంజక్షన్లు ఎంతవరకు చేసింది మృతదేహాల తొలగింపు గూర్చి తెలియ చేయాలన్నారు.

ఢిల్లీనుండి రావద్దని కోరుతాను

ఢిల్లీనుండి యిక్కడకు ఎవరినీ రావద్దని తాను కోరగలనని రాష్ట్రపతి ప్రకటించారు.

తుఫాన్‌రాగానే ప్రధానరోడ్లలోపడినోయిన చెట్లన్నింటిని రోలంగించినట్లు రోడ్డు భవనాల మంత్రి శ్రీదనుమోలు వెంకట్రావు తెలియజేయగా తాము గమనించినట్లు తెలిపి రాష్ట్రపతి అయనను అభినందించారు.

కమిషనర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం సహాయ కార్యక్రమాలను అమలుజరుపుతున్న తీరును వివరించారు. బి. ఏ. ఎస్. అధికారి శ్రీ ఏ.వి.ఎస్ రెడ్డిని యిక్కడకు ప్రత్యేకంగా పంపినట్లు ముఖ్యమంత్రి తెలుపగా శ్రీ రెడ్డి తమకు తెలుసునన్నారు.

సామాన్య వ్యక్తిగా వచ్చాను

గాంధీ క్షేత్రంలో నిర్వాసితుల సుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు :

"చాలామంది మరణించినట్లు వార్తలు అందుతుండగా రాష్ట్రపతి భవన్‌లో తాను కూర్చొనలేక పోయాను. ఇక్కడకు రావాలను కున్నాను. ప్రధానమంత్రికి చెప్పాను. నేనువెళ్ళలేక పోతున్నాను మీరైనా వెళ్ళండి అని ఆయన కోరారు.

"హెలికాప్టర్‌లో రేపల్లె. గుంటూరు, పెద్దామసుకున్నా వాతావరణం బాగాలేదు వీలుకాదన్నారు. రాష్ట్రపతిని కడా మరింత జాగ్రత్త తీసుకుంటున్నారు. నేను మిమ్ములను కలవాలనుకున్న సామాన్యవ్యక్తిగావచ్చాను" అని ఆయన అన్నాడు.

సరిహద్దు గాంధీ అరెస్టు

కరాచీ, నవంబరు 24

సరిహద్దుగాంధీ పేరుతో అందరికీ సుపరిచితులైన ఖాన్ అబ్దుల్‌గఫార్ ఖాన్‌ను నిన్న అరెస్టు చేసినట్టు పెషావర్ పోలీసులు తెలియజేశారు.

వాయవ్య సరిహద్దు రాష్ట్ర రాజకీయ నాయకుడు 95 సంవత్సరాల కురువృద్ధుడు అయిన బాచాఖాన్ (సరిహద్దు గాంధీ) పాల్గొనగల అష్టనిస్తాన్‌కు అనుమతి లేకుండా వెళ్ళడానికి ప్రయత్నించారని పోలీసులు ఆరోపించారు.

ఆయన కుమారుడు, నేషనల్ అవామీ పార్టీ అధ్యక్షులు అయిన ఖాన్ అబ్దుల్ వలీ ఖాన్‌ను యిటువు ఒక కుట్ర కేసులో ప్రత్యేక కోర్టు విచారిస్తున్నది.

పాకిస్తాన్‌లోని రాజకీయ పరిస్థితి, తనకు సంతృప్తికరంగా లేదని గత శుక్రవారం ఒక ప్రెస్ కాన్ఫరెన్సులో ప్రార్థనల సందర్భంగా శ్రీ బాచాఖాన్ అన్నారు. ప్రభుత్వం అనుమతి యివ్వకపోయినా తాను అష్టనిస్తాన్ వెళ్ళి అక్కడ నిరవధిక పోరాటం అయన అన్నాడు. భుట్టో పాలనా కాలంలో కూడా అయన అష్టనిస్తాన్ వెళ్ళిపోదలచారు. అయితే అయనను ప్రభుత్వం నిరోధించింది.

సైన్యం రావింపు

(1 వ పేజీ తరువాయి)

ప్రాంతాలలో 187 మంది, రేపల్లె తాలూకాలో 94 మంది మరణించారని ఆయన తెలిపారు.

జిల్లా అధికారులు సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. అన్నిరకాలుగా సహాయ కార్యక్రమాల నిర్వహణకు బాపట్ల వద్ద జిల్లా కలెక్టర్ హోదాగల అధికారి కుమారి సుజాతరావు, రేపల్లె, పొన్నూరుల వద్ద ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లను నియమించారు.

గుంటూరు పట్టణం, బాపట్ల తాలూకా, పొన్నూరు, ఆ పరిసరప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చూచేందుకు అదనపు వాహనాలను, తగిన మందులతో వైద్యబృందాలను దెబ్బతిన్నప్రాంతాలకు పంపారు.

దెబ్బతిన్న ప్రాంతాలలో శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు, సహాయ కార్యక్రమాలలో సహాయపడేందుకు ఈ ప్రాంతాలకు పోలీసు నిల్వందిని కూడా పంపారు.

సర్వస్వం కోల్పోయిన ప్రజలకు రేషన్ అందించేందుకుగాను బాపట్లకు 4 లారీలు, రేపల్లెకు 6 లారీల బియ్యాన్ని పంపినట్లు ఆయన తెలిపారు.

గన్నవరం విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా మంపుకు గురైన ప్రాంతాలలో ఆహార పొట్లాలను సరఫరా చేసే కార్యక్రమము కొనసాగుతున్నది.

జిల్లా సహాయ కమిషనర్ శ్రీ గ్రావణ కుమార్‌తోపాటుగా బాపట్ల, రేపల్లె, పొన్నూరు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించిన అనంతరం శ్రీ కమలనాథన్ నేదిక్కడకు తిరిగి వచ్చారు.

ఉపాధికోసం గుంటూరుకు, ఆ పరిసర ప్రాంతాలకు చేరుకున్న దాదాపు 25 వేల మంది ప్రజలను ప్రత్యేక బస్సులు, లారీలలో వారి వారి స్వస్థలాలకు తరలించటం జరిగిందన్నారు.

గుంటూరులో తెరువబడిన 30 సహాయక శిబిరాలలో 30 వేలమంది ప్రజలకు ఆశ్రయం కల్పించటం జరిగిందనీ, వీరందరికి గత రెండురోజులుగా ఆహారాన్ని అందించటం జరుగుతున్నదని చెప్పారు. దీనితోపాటుగా 36 వేల లీటర్ల పాలను వీరికి అందించటం జరిగిందన్నారు.

గత రెండురోజులలో గుంటూరు పట్టణం, తాలూకాలలో 250 టన్నుల బియ్యాన్ని వండి బాధితులకు ఆహారాన్ని అందించటం జరిగిందన్నారు.

దెబ్బతిన్న ప్రాంతాలలో బియ్యం, కిరోసిన్ వంటి అత్యవసరవస్తువులను తగినంతగా సరఫరాచేసేట్లు చూసేందుకు చర్యలు తీసుకొనబడుతున్నాయి. కొరత ఏర్పడిన ప్రాంతాలకు కిరోసిన్‌ను పంపటం జరిగిందని తెలిపారు.

అత్యవసరవస్తువులను అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

పప్పు గోళ్ళ జిల్లాలో ఆర్. టి. సి. కి రు.1 లక్ష నష్టం

ఏలూరు, నవంబరు 23

తుఫాను మూలకంగా పశ్చిమ గోదావరి ఆర్.టి.సి. డివిజన్ దాదాపు లక్షరూపాయల ఆదాయం కోల్పోయింది.

ప్రత్యేకించి చింతలపూడి, జంగారెడ్డిగూడెం లచితర రూట్లలో చెల్లా చెడిపోవడం వలన బస్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికి ఆ సర్వీసులు పునరుద్ధరించబడినట్లు పశ్చిమ గోదావరి డివిజనల్ మేనేజరు శ్రీ ఎస్. వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలియచేసారు.

నర్సాపురం, ఏలూరు డిపోలకు చెందిన బస్సులు గోడలు పడిపోవడం చేత దాదాపు 5 రోజుల నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది.

ఏలూరు రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయిన గోదావరి ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులను హైదరాబాద్ చేరవేసేందుకు 20బస్సులు ప్రత్యేకబస్సు, అలాగేవిశాఖపట్నం, విజయవాడ, గుడివాడలకు ప్రత్యేక బస్సులు నడపబడినట్లు తెలియ చేసారు.

ఈ నెల 22 వ తేదీన ఆర్.టి.సి. తుఫాను ప్రభావితులు, జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, చీఫ్ ఇంజనీర్ శ్రీ వేణుగోపాలరావులు ఏలూరు సందర్శించారు.

శ్రీ ఆర్. ప్రభాకరరావు చీఫ్‌పరేటర్, నర్సాపురం, ఏలూరు డిపోలకాలియలను 60 ఎక్స్‌గ్రేషియా, అడ్వాన్సుగా 2 నెలల మూల వేతనం మంజూరు చేశారు.

కర్నూలులో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం ప్రారంభం

కర్నూలు, నవంబరు 24

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీకి అనుబంధించి బనిన కర్నూలు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం మొన్నటి నుండి యిక్కడ పనిని ప్రారంభించింది.

ప్రరింగ్ అనే పేరుగల శాస్త్రీయ భవనంలో యిది పనిచేస్తున్నది. భవిష్యత్‌లో ఏర్పాటు చేయబడిన ప్రరింగ్‌యూనివర్శిటీకి యిది కేంద్రం కాగలదని భావిస్తున్నారు. ఈ కేంద్రానికి శ్రీ జి. పి. శాస్త్రి ఇంచార్జిగా వున్నారు. ఎం. ఏ. యిందు ఎం. ఎస్‌సీలో మొత్తం 35 మంది విద్యార్థులు చేరారు.

డిసెంబరు మొదటి వారంలో రాష్ట్ర గవర్నర్ ఈ జిల్లాలో పర్యటించి సంస్థలోని ప్రారంభోత్సవం చేస్తారు.

బందరు, బాపట్ల, రేపల్లె తాలూకాలకు పూర్తి శిస్తు రెమిషన్‌కై సిఫారుసు

వ్యవసాయశాఖ అధికారుల సమావేశం చేసినట్లు వ్యవసాయ మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 24

వ్యవసాయశాఖ కార్యదర్శి, డైరెక్టరు, కరువు సహాకారశాఖ అధికారుల సమావేశం నిన్న ఉదయం హైదరాబాదులో జరిగింది. సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ చొప్పదండి రాజారావు పాల్గొన్నారు.

సమావేశానంతరం శ్రీ చొప్పదండి రాజారావు పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను గురైన ప్రాంతాల్లో ఎంత నష్టాన్ని వెంటనే అంచనా వేయాలేకపోయామని, దావత్లు, బందరు, రేపల్లె తాలూకాలలో పూర్తి శిస్తు రెమిషన్ ప్రకటించవలసిందిగా సమావేశం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని ఆయన తెలిపారు.

సమావేశంలో పంటల నష్టం నష్టపోయింది కాబట్టి, ప్రభుత్వం వెంటనే ప్రకటన చెయ్యాలని, దీనితోపాటు వ్యవసాయ రుణాల వసూళ్ళను వాయిదా వేయడం, పశ్చిమవారిక రుణాలను, కుదుర్చలిక రుణాలను మరో సంవత్సరం పొడిగించటం, కుదువ పెట్టిన నగలను వెనక్కి యివ్వటం, పశువులకు మేత సరఫరా చేయటం అవసరమని అన్నాడు.

వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు తీవ్ర కష్టనష్టాలకు గురయ్యారని వారిపరిస్థితి అత్యంత దయనీయంగా వుందని అన్నాడు. వ్యవసాయ కార్యక్రమాలపై ఆధారపడిన పారిశ్రామిక కార్మికులకు పనిలేకుండా పోయిందని చెప్పాడు.

ప్యాక్టరీలు దెబ్బతిన్నందువల్ల తుఫాను కోల్పోయిన వారికి పునరావాసం కల్పించే అవకాశాలను పరిశీలించటానికి త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నానని అన్నాడు. పరిశ్రమలు, వాణిజ్య వర్గాలు, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని అన్నాడు.

దివి సీమకు మరో 4 హెలికాప్టర్లు

హైదరాబాద్, నవంబరు 24

కోస్తాఆంధ్ర దివాసు బాధిత ప్రాంతాల్లో సహాయ చర్యలకుగాను హెలికాప్టర్లు నిన్న ఆదివారం కిరోసిన్ ఖర్చు చేసిన ఆహారం అందించాయి.

దివిసీమనుండి తూర్పున 30 మైళ్ళ దూరం ఉన్న ప్రాంతంలో 25 మందిని రక్షించారు. వారికి హెలికాప్టర్ నీళ్ళంది దువ్వట్లు ఇచ్చి చివరికి విజయవాడ లకు చేర్చింది.

హెలికాప్టర్ కార్యకలాపాలను మరో మూడు రోజులకు విస్తరించాలని దివాన దళాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. మరో నాలుగు హెలికాప్టర్లు ఇచ్చేందుకు సైన్యం నిరాకరణం అంగీకరించింది.

రైతులు తమపొలాల్లో మేటవేసుకుపోయిన ఇసుకను తొలగించేందుకు, పంపుసెట్లు మరమ్మత్తులు రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి బ్యాంకు రుణాలు యివ్వడానికి అంగీకరించిందని మంత్రి తెలియజేశారు.

రేపటినుండి ఎనిమిది హెలికాప్టర్లు, మూడు డకోటాలు, అగ్రో విమానాల దళం సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటాయి.

బేగంపేట విమానదళ కేంద్రం నిర్వహించే ఈ సహాయ కార్యకలాపాల పర్యవేక్షణను ఎయిర్ ఆఫీసర్ కమాండర్, ఇన్-చీఫ్ (ట్రైనింగ్ కమాండ్) ఎయిర్ మార్షల్ రణజీత్‌సింగ్ నేడు బెంగుళూరు నుండి హైదరాబాద్ వచ్చారు.

ఆర్థికమంత్రి సందేశం

కోస్తా జిల్లాలో సంభవించిన తుఫాను సందర్భంగా ఆర్థికమంత్రి శ్రీ వి. రంగారెడ్డి దిగువ సందేశం జారీచేశారు.

గత శనివారంనాడు మన రాష్ట్రంలోని కోస్తా జిల్లాలో మునెన్నడూ కనీవినీ ఎరగని తుఫాను సంభవించిందని తెలిసి నేను దిగ్భ్రాంతి చెందాను.

సహాయనిధి వసూలుకై అఖిలభారత యువజన, విద్యార్థి సమాఖ్యల పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 24

తుఫాను బాధితుల సహాయానికై నగదు, దుస్తులు, ఆహారధాన్యాలు, ఇతర పదార్థాలు వెంటనేసేకరించి తుఫానుకుగురైనప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సహాయక కమిటీలకు అందచేయాలని అఖిలభారత విద్యార్థి, యువజన సమాఖ్యలు వాటి అన్ని శాఖలకు పిలుపు నిచ్చాయి.

తుఫానుకుగురైనవారికష్టాలను తీర్చడానికి చేయగలిగినదంతా చేయాలని ఆ ప్రకటనలో తెలియజేశాయి.

కేంద్ర ప్రభుత్వం ఎక్కువ నిధులను మంజూరు చేయాలని, తుఫాను బాధితుల పునరావాసానికి జాతీయ స్థాయి సహాయక ఉద్యమాన్ని ప్రారంభించాలని ఈ రెండు సంస్థలు కోరాయి.

తుఫానుకుగురైనవారికష్టాలను తీర్చడానికి ఆర్థికంగా సాధ్యమైనంత మేరకు ఆదుకోవలసిందిగాను, ఆంధ్రప్రదేశ్ ఇస్కస్, ఆంధ్రప్రదేశ్ శాంతిసంఘం, భారత డి. డి. ఆర్. స్నేహసంఘం రాష్ట్రశాఖ తదితర ప్రాంతీయ సేవాసంస్థలు విడుదల చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేశాయి.

గత శనివారం రాత్రి సంభవించినమన్నెస్సుడూ ఎరుగని తుఫాన్‌వల్ల మృతి చెందిన బాధితుల ప్రకటనపై సంతాపం చేసినవారు తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

ప్రకటనపై రాష్ట్ర ఇస్కస్ ప్రధానకార్యదర్శి డా॥ పద్మావతీశాస్త్రి, రాష్ట్ర శాంతి సంఘం ప్రధానకార్

కలపర్రు గ్రామంలో హరిజనులపై అగ్రకులస్థుల దౌర్జన్యం

పగో॥ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షుని ఖండన

ఏలూరు, నవంబరు 23

ఏలూరుతాలూకాకలపర్రు గ్రామంలోనున్న చెర్వు బంజరులో హరిజనులచే సాగు చేయబడిన పరతను ఎత్తుకొని పోవడానికి ప్రయత్నించి, అడ్డగించిన హరిజనులను కొట్టిన అగ్రకులస్థుల దుర్మార్గాలను, పిర్యాదు చేసినప్పటికీ, ఏమీ తర్య తీసుకొనని పోలీసువైఖరిని, హరిజనులు సాగును నమోదు చేయక, భూస్వామి కొమ్ముకాస్తున్న కరణం వైఖరిని వ॥ గో॥ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ పి. వి. సారథి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

కలపర్రు గ్రామంలో పుట్లమ్మ చెరువులో 1972 సం॥ నుండి 96మంది హరిజనులు, అడుండపీయులు కలసి సాగు చేసుకుంటున్నారు. తన కుమారుడు మిలటరీలో పని చేయుచున్నాడు కనుక తనకు 5 ఎకరముల భూమి ఆ చెర్వులోనే కావాలని అగ్రకులానికి చెందిన కమ్మిశెట్టి రమణయ్య డిమాండ్ చేశాడు. కావాలంటే వేరేచెరువులో తీసుకొనమని ఈ చెరువులో మేము సాగు చేసుకుంటామని హరిజనులు నిరాకరించారు. కాని రమణయ్య అందుకు అంగీకరించక ప్రతిసంవత్సరం ఆ భూమికానే సాగుచేస్తున్నట్లుగా హరిజనులపై రెవిన్యూ వారికి, పోలీసు వారికి రిపోర్టులు ఇవ్వటం అన్నిసార్లు ఆ రిపోర్టులు తప్పుడు రిపోర్టులని తేలటం జరిగినది.

కొంతకాలం అడంగులలో వ్రాయకపోయినప్పటికి 1976 లో హరిజనుల సాగును కరణం నమోదు చేశాడు. ఈ సం॥ కూడా కమ్మిశెట్టి రమణయ్య హరిజనులను దాటించటం కొరకు రు. 1000/- ఇచ్చారా హరిజనులు పెంచుకున్న వరి నాటుమడిని దున్ని పొలములో తొలగించి పాడుచేశాడు. ఈ విషయం పోలీసు వారికి రిపోర్టు చేసుకున్నప్పటికి ఏమీ చర్య తీసుకొనలేదు.

అనంతరం వ్యయప్రయాసలకు ఓర్చి హరిజనులు 20 ఎకరాలో వరి సాగు చేశారు, సరిహద్దు భూమియైన కరణం భూముల నుంచి ఇతరుల భూమి నుంచి నీరు పెట్టుకొని సాగు చేసినారు. ఆ విషయం కరణానికి తెలిసినప్పటికి ఆగస్టులో నమోదు చేయవలసిన సాగును పంట కోతకు వచ్చే ఈ నాటికి కూడా సాగు వ్రాయక పోవడం అగ్రకులాల అనుకూల వర్తనగా కన్పిస్తున్నది.

పంటకు వచ్చిన చేను కోసుకుపోతుండగా పట్టుకున్న యిద్దరిని కొట్టి మరల ఏలూరు రిపోర్టు యిచ్చుకొనుట కోసం వచ్చిన హరిజనులను రమణయ్య తన అనుచరులు కొట్టినట్లుగా రిపోర్టులు పోలీసువారికి యిచ్చుకున్నప్పటికి యింతవరకు ఏమీ చర్య తీసుకొనక పోవటం దారి అన్యాయం అని హరిజనులచే సాగుచేయబడిన భూమిలోని పంట హరిజనులకే దక్కేటందుకు వారికి తగిన రక్షణ కల్పించాలని, సాగు ఎవరు చేసినది వాస్తవంగా తెలిసి కొనుటకు జిల్లా కలెక్టరు ద్వారా బహిరంగ విచారణ జరిపించి హరిజనులకు న్యాయం చేకూర్చాలని శ్రీ సారథి డిమాండ్ చేశారు.

ANDHRA UNIVERSITY

NOTIFICATION

The last date for submission of applications together with the prescribed fee for admission to the undermentioned Examinations to be held in March/April, 1978 is as noted hereunder :

1) Matriculation, P. U. C., Oriental Titles and Diploma in Music } 15th December, 1977

2) B. A., B. Sc., and B.Com., (New Scheme) including B.Sc., (Home Science) } 26th December, 1977

Applications received after the dates prescribed above will be accepted by the Vice-Chancellor at his discretion on payment of penal fee at the following rates provided the candidates do not present new subjects :

For first two days Rs. 2-/
Between third & tenth day Rs. 10-/
Between eleventh & twentieth day Rs. 50-/

applications for the examinations received after the twentieth day even with maximum penal fee will not be accepted.

Notes: Candidates appearing for the Examinations under New Scheme should apply in the new application forms prescribed for these examinations. Supplemental and private candidates can obtain application forms from the Colleges in their Vicinity. Typed or applications of previous years will not be accepted.

University Office, Waltair, Dated : 15-11-1977. } CH. SRIRAMAMURTHY, Controller of Examinations.

Endorsement No. B11/SUP/343/78 Dated : 15-11-1977

కీటకముల బారినుండి పంటల రక్షణకై రైతుల మొట్టమొదటి ఎంపిక

"ఆల్టాక్స్" బ్రాండు

పిల్లి మరుగులు (పట్టుపైన పొడులు)

పి పంట పూర్తిగా పి జాతి చేర్చడానికి పాపి జిప్సి అపోహపైన సాధనం. కార్బరిల్ 50% దట్టి డి పి, కి డి టి. 50% దట్టి బి పి, బి ఎచ్ సి 50% దట్టి. డి పి. ఎండోసల్ఫాన్ 35 ఇ.సి., మలాథియాన్ 50 ఇ.సి. మున్నగునవి.

Alltox ఇండీక్లే

2, ఉద్యోగ నగర్, ఎస్ వి రోడ్, బోరివాలి (పశ్చిమం), బొంబాయి-400 062

Indo advertising/77/41

సంప్రతించండి : మెస్సర్స్ మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్
26 1-90, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట గుంటూరు-522001
ఫోన్స్ 22039, 24128

నాటి బందరు ఉప్పెన

(2వ పేజీ తరువాయి)

తన స్థానాలు పట్టు నామెకు తొడిగిరి. ఆమె యా పట్టుతోనే రోజులు గడిపెను. వారి భోజనశాలయు, కచ్చేరి సావడియు పై అంతస్థులోనే యుండెను. వీరందరును చేసిన వంటగదిలోనికి ప్రవేశించి, ప్రవాహజలముకాలికిదగులుటచేనవటనుండి తొందరగా కచేరి సావడిలోనికి పోవుటకు ప్రయత్నించిరి. కాని వాయు తీవ్రత వలన తలుపులు విగిసుకుపోయి తెరవ నాధ్యముగాక, పోవుటచే అచటనే నిలబడిపోయిరి. కొందరు విలియట్సు బ్లడ్రిండ తలదాచుకొనిరి. ఇంతలో గడేలు మనస మెద్ద ధ్వనితో నీరు పోసులచిన గట్ట నేల ఎడిపోయెను. దానితోబాటు నీరు దాగిన గది యొక్క అడుగు భాగము కొంతకూడ కూలి పోయెను. ఒక్క పడక గది తక్క మిగిలిన పడక గదులన్నియూ నేల మట్టమై పోయెను. ఇంతలో మెట్లమనస నుండి యొక పరివారుని కుమారుడు తన కుటుంబ మంతయు వెళ్లవ పాలైనట్లును, తాను వరండా వద్దకు కొట్టుకుని వచ్చితనియు నరవగా, మెయి తన్ గారతనిని రక్షించిరి.

అలలు-మంటలు

అర్ధరాత్రమున తిరిగి రెండవసారి మరొక వెల్లువ కొట్టుకొనివచ్చెను. హత శేషులయిన జాలరులు, ఈ రెండవ ప్రవాహం వచ్చుటకు ముందు సముద్రము మధ్యమున సుడియుచున్న యగ్నిని చూచితిమని తెలుపుటచే, నది యగ్ని పర్వత సంబంధమని తలంతబడెను. మరి రెండు గంటల యనంతరము విలయ తాండవము నల్పిన ప్రళయ జలము సముద్రము పంకకు మరలుచున్న భయంకర ధ్వని వినవచ్చెను. అంతట క్రమముగా గాలియు, ప్రవాహమును తగ్గి, నెమ్మదిగా తెల్లవారి, వెలుతురు వచ్చెను.

30 వేలమందిని ఆహుతిగొన్నవుప్పెన

నాటి రాత్రి సంభవించిన మరణము పాలయిన 30,000 జనాభాలో చాల కొంది మందికి మాత్రమే దహనాదికములు జరిగెను. గవర్నమెంటు హాస్పిటలంతయు మరణించి, మరణించనున్న జనుల విళ్ళత కళేబరములతో నిండిపోయెను. శవములు నడుమ, మరణించెనని పరుండబెట్టిన యొక బాలుడు, డాక్టర్లు ప్రయోజనము లేదని చెప్పి నను వినక కొందరు ధర్మాత్ములు ఉపచారములు చేయుటచే బ్రతికి, మద్రాసులోని యనాథ శరణాలయమునకు చేర్చబడెను, అతడు మరణించెనని తలచిన విగతభర్తృకయైన వానితల్లి తన ఏకమాత్రపు పుత్రుడు గతించెనని, ఆశ లన్నియుచెడి చిత్తెత్తిపోయెను, బందరు బెజవాడ కాలువలోని నీరంతయు ప్రవాహముతోబాటు సముద్రములోనికి పోయి బారియయ్యెను, సామానులతో నిండి, యినుప గొలుసులతో బాకులతో భద్రము చేయబడిన పడవ యొక్కటియు కాన్పించలేదు. కాలువ మార్గమంతయు మరణించిన స్త్రీ, పురుషుల శవములతో నవటాచేయబడినట్లు నిండియుండెను. గవర్నమెంటు అనుపత్రి యావంతయు చెక్కుచెదరలేదు. తిరిగి ఎన్నడును వారుక కుపయోగించకపోయినను బందరు కోటలోని యింగ్లీషు చర్చికూడ చెడలేదు. సంవత్సరములు యనంతర మవటి యిటుకలన్నియు. పట్టణమునందు నూతనముగా నిర్మించబడిన మెయింటు ఆంధ్రాను చర్చికి వాడబడెను. (ప్రస్తుత మాపూర్వ స్థలమున, చుట్టునున్న ప్రాకారమును, మంట స్థంభమును మాత్రమే యున్నవి.) బందరు కోటయందు యింతకు ముందు పేర్కొన బడిన పురాతనములైన కట్టడములు తప్ప మిగతా యిండ్లన్నియూ కూలినవి. ఒక్క యింటి శిథిలములనుండి 70 శవములు బయట పడెనని. నవటి మరణము లెంత హెచ్చుగా నుండెనో యూహించు కొనవచ్చును.

చనిపోయినవారి సంఖ్య 30 వేలకంటె ఎక్కువే

సముద్రము యథాస్థితికి వచ్చిన కొన్ని రోజుల వరకు కూడ బందరు కోట మిగతా ప్రపంచంతో విడివడియే యుండెను. పట్టణమునకును, బందరు కోటకునుగలఆచూర్గము పూర్తిగా బాగు పడునప్పటికి అడుదూసములు పట్టెను. ఎల్లెరలను బ్రతికిన వారి కంటె మరణించిన వారిసంఖ్య మిగుల హెచ్చుగా నుండుటచే దహనాదికములు జరుపు పని మిగుల కష్టమయ్యెను. అసంఖ్యాకములుగా నున్న శవములను త్వరలో తొలగించనిచో, నవి కుళ్ళి, దుర్గంధము వలన నంటురోగములు ప్రబలునను భయము హెచ్చుటచే, కాన్పించిన స్త్రీ, పురుష, శిశు శవములను, అవులు, ఎద్దులు, గాడిదలు, కుక్కలు, పిల్లులు మొదలగు జంతు కళేబరములను హతశేషులు విచక్షణ లేకుండా నిపాయిలు కవాతు చేయు ప్రదేశమున గల 2 పెద్ద నూతుల లోనికి త్రోసివేసిరి. అంత్య సంస్కారములు జరగనిచోట సముద్రములోను, ఇతరత్రాను త్రోసివేయబడిన కళేబరములలో పోల్చి చూచునెడల పై బావుల యందు త్రోయబడిన వారి సంఖ్య యత్యల్పము.

ప్రవాహము చాలానేపు జైలుసుముట్టడించెను. దజన్లకొలది శవములు కొట్టుకొని వచ్చి చుట్టును చేరెను. కాని జైలు గోడలు చెక్కు చెదరక పోవుటచే ఖైదీ లెవరికిని అపాయము కలుగలేదు. చుట్టుప్రక్కల గల పోలీసు, నిపాయి లైనులన్నియు మూలపుట్టుగుగ తుడిచి పెట్టుబడిపోయెను. మొదటి లైనులో కాపురమున్న వారు 245 మందియు, రెండవ లైనులోని వారు 356 మందియు మరణించిరి. నాటి నుండియు ప్రభుత్వము వారి పట్టణమున నిపాయిల నుంచుట మానివేసిరి.

నిద్యుక్తధర్మం వీడని తెలుగు జోదులు

మనదలు హెచ్చుగా పట్టణమును ముట్టడించిన సమయమున పోలీసు గార్డులు నియమితులై కలెక్టరు కచ్చేరిని, ఖజానాను కావలిగా నుండుడిరి. ప్రేసు పాళములను డ్రెంచుకొని, సర్వజనరువుల యందును, ప్రియములైన యిళ్ళు, వాకిళ్ళు యందును మమకారము విడిచి, స్వధర్మ నిర్వహణ యందు అచంచలులై నిలువ ఒడి యున్న యా ధీరబృందము నెదుర్కొన్న మృత్యువు పైతము సాహసించలేకపోయెను. చుట్టు ప్రక్కల మరణించిన జనుల యొక్కయు, గొడ్డునోదల యొక్కయు మృత కళేబరములు వారి చుట్టు ప్రక్కలకు కుప్ప తెప్పలుగా వచ్చి పడుచున్నను, అంటొక్కటును భయ విహ్వలులై తమ విద్యుక్త ధర్మమును విడిచి పుచ్చితలేదు. ప్రవాహ మంతరంతరు హెచ్చి ప్రెజిరీలో ప్రవేశించి, యమ్మోగిములో కొన్ని పెట్రోలును ఎగులగొట్టి తేలవైచుకొని పోబోయెను. కాని యుబ్బు తునకల వంటి యా తెప్పగు జోదులు ప్రాణములపై నాశవిడి, ప్రవాహముతో బోరాడి, ప్రెజిరీని గాపాడిరి. మన జాతి యొక్క సర్వ శక్తులకు నగ్నిపరీక్ష యనదగిన యా సమయమున సహజ స్థైర్య సాహసములను, నిశ్చల కార్యదీక్షను గనపర్చిన యా యాంధ్ర వీరుల గాథ మచిలీపట్టణ చారిత్రమున ఉపబృంహణములలో లిఖింపబడినది. ఆంధ్రులు కార్య శూరులుగా ఎసు నంద మోపున జ్ఞానురీ యువతరమును గాంచి తలలు వాల్చుదగును. ఆ సమయమున సరిగా నిట్టివి గాకున్నను తెలుగుజాతి సాహసౌదార్యములను ప్రదర్శించు పెక్కు కార్యక్రమములు జరిగినవి.

గుడివాడ వరకు బందరు ఉప్పెన

ప్రవాహము 17 మైళ్ళ భూభాగము దూరము గల గుడివాడ లోనికి చొచ్చుకొని పోయి, దారి పొడుగునునుగం సర్వమును నాశనమొనర్చెను. రాత్రి 2 గంటల పై నుండి ప్రవాహము వెనుకకు దిరిగెను. కాని తిరిగి పోవునపుడు పైతము ప్రవాహము నాశనమే గావించెను. సముద్ర తీరమున నిలువబడి వెనుకకు మరలు చిన్న తెరటములు పైత మెంతయో నేగముతో ఇచుకను, సత్తగుల్లను దూరతీరాలకు కొని పోవునో గమనించిన వారికి 17 మైళ్ళ భూభాగము నాక్రమించి, సకల భవన, వృక్ష, సస్యజీవనాశనము గావించిన యా మహా రుద్ర ప్రళయ జలరాశి ఎంత యనర్థ మొనర్చియుండెనో కొంతమనైనా గ్రహించగలరు. ఈ తిరుగు ప్రవాహము నాశనమును పూర్తి గావించెను. రొలిప్రవాహమునకు చుట్టువలి, యాగిసలాడు పెట్కు భవనములీ దెబ్బరో నేలమట్టము లయ్యెను.

1.2 ఏళ్ల అనంతరం బైటపడ్డ శవాలు

పెక్కు కళేబరములు బురదయందు సిక్కి 1,2 సంవత్సరముల యనంతరము కన్పించినను, విళ్ళతములు కాక సహజస్థితి లాగేయందు టాశ్చర్యము గలిగించెను. కాని యదేమి చిత్రమో గాని, ప్రవాహము తగ్గినతోడనే కన్పించిన నీల్కపులెను, నూలు పప్పులు అన్నీ దగ్ధములైనట్లు, ముట్టుకొనగానే పేలికలై పోయెను.

జల ప్రళయము శాంతించెను. కాని తోడనే నరరూప రాక్షసులు చుట్టుకొనిరి. రాత్రి సందుల, గొందుల నక్కి ప్రాణములు దక్కించుకున్న వారు వెలుగుకన్పించగానే బయటపడి మరణించిన వారి యాభరణములను రాక్షసులవలె పీక నారంచించిరి. బందరుకోట, చుట్టు ప్రక్కలను మరణించిన వారికి దహనాదికములు జరిపించుటకు కెప్టెన్ బ్రౌన్, లెఫ్టినెంటు ఒగ్రేడేగారి నాయకత్వమునను పట్టణములోని మృతులకు సంస్కారములు జరుపుటకు కెప్టెను హేస్టిరుగారి నాయకత్వమునను దళాలు లేర్పర్చబడెను. ఈ ప్రయత్నములనుసాగించుట దుర్ఘటముగా నుండెను. బ్రతికిన వారు సారాయి పీపాల చుట్టునుచేరి, గంద గోళము చేయుసాగిరి. చచ్చినవారిపైబడి, వారి నగలు దోచుకొనుట కెవ్వరికిని భయము లేకుండెనుగాని, దహనాదికములు జరుపుటకుప్రతివాటునుహడలు నటించుసాగిరి.

బందరుకోటలో మరణించిన వారి మృతగులను హరించుటకు చేయి నరుకుచుండగా నొకనిని, తమ్ముటలు హరించుటకు చెవి నరుకుచుండగా నింకొకనిని పట్టుకొని బందించిరి. విచారించగా వారు అట్టిపెక్కుదుష్కార్యములు గావించినట్లు బయలుపడెను. ఈవిధముగా నగలను హరించి, గుంపుగుంపులుగా బంగారమును అమ్ముకొనుటకు బావట్లకు పరుగిడు చుండు జనుల వలన బందరు విషాద గాథ బయటి వారికి తెలియవచ్చెను.

అదృశ్యమైన కిరోసిన్ పునర్దర్శనం

విజయవాడ, నవంబరు 24

తుపానువలన విద్యుత్ సరఫరా విచ్ఛిన్నం కావడంతో పట్టణంలో కిరోసిన్ నిల్వలు బ్లాక్‌మార్కెటింగ్‌లో వెళ్లిపోయాయి. అదిపాలం నుండి పట్టణ వాసులు కిరోసిన్ కొరకు చెదుకోవలసని వచ్చింది.

అదును చూచుకొని వ్యాపారులు విజయవాడలో లీటరు రు. 2 లకు, గుంటూరులో రు. 4 లకు అమ్మడం ప్రారంభించారు.

ఈ పరిస్థితి గమనించి పౌర సరఫరాల శాఖ ఆకస్మికంగా కిరోసిన్ నిల్వలను వీటిదల చేసింది. దానికి తోడు పట్టణంలో పాక్షికంగా విద్యుత్ సరఫరా కూడా పునరుద్ధరింపబడింది.

పట్టణంలో కన్నా గ్రామాల్లో కిరోసిన్ లభ్యమయ్యే పరిస్థితి కొంత మెరుగ్గావుంది

తుపాను తాకిడికి బాగా నష్టపడిన అవనిగడ్డ, దివి తాలూకా పౌరసరఫరా శాఖ ఎక్కువ మొత్తంలో కిరోసిన్ పంపించినట్లు పౌరసరఫరా అధికారి ఒకరు తెలియచేశారు.

తుపాను బాధితులకు పలు సంస్థల సహాయం

హైదరాబాదు, నవంబరు 24

ఆంధ్రప్రదేశ్‌లో తుపాన్‌బాధితుల సహాయార్థం తొలివాయిదా లక్షరూపాయల విలువచేసే మందులు ఆంధ్ర ప్రభుత్వానికి విరాళంగా యివ్వాలని ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (ప్రభుత్వరంగసంస్థ) నిర్ణయించింది.

ఐరాస సహాయ ప్రకటన

గత 11 రోజులుగా భారత దేశంలో సంభవించిన తుపానువంటి తుపాను గత శతాబ్ద కాలంలో రాలేదని ఐరాస తుపాన్ సహాయ కార్యాలయం (అన్‌డ్రో) నేడిక్కడ తెలియజేసింది

పాంతదేశం యింపరవరకు ఐరాస సహాయ కార్యాలయాన్ని సహాయం కోరలేదని అన్‌డ్రో ప్రతినిధి చెప్పారు.

న్యూఢిల్లీలో అన్‌డ్రో శాశ్వత ప్రతినిధి రోగర్ హోల్గాడు ద్వారా సహాయం అందచేస్తామని ఆ ప్రతినిధి చెప్పారు.

ఐరాస పిల్లల సహాయనిధి సంస్థ (యునిసెఫ్) భారత్‌కు సహాయం అందజేయటం ప్రారంభించింది.

భారత ప్రభుత్వం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వంటి జాతీయ సంస్థలు తుపాన్‌కు గురయిన ప్రాంతాలలో పెద్దయెత్తున సహాయ కార్యక్రమాలు ప్రారంభించాయి.

తుపాన్, పీడిత ప్రాంతాలలో తక్షణం సహాయం నిమిత్తం సమకూలు పంపిణీ చేసేందుకై రు. 1,82 చేలు యునిసెఫ్ పంపిణీచేసి, ఆ మేరకు పోల్గాడుకు అధికారం యిచ్చింది.

వైమానిక దళ సిబ్బంది విరాళం

బేగంపేట ఎయిర్‌పోర్టు స్టేషన్ వైమానిక సిబ్బంది ఒక రోజు ఆహార పదార్థాలు ఆంధ్రప్రదేశ్‌లో తుపాను బాధితులకు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.

ఇక్కడ వైమానిక సిబ్బందికి యిచ్చే ఒక రోజు రేషన్ మారు నాలుగువేలమందికి సరిపోతుందని పత్రికల వారికిచెప్పారు.

చర్చిల సహాయం

తమిళనాడు యూనైటెడ్ పెంటికాస్టల్ సొసైటీ (యు.పి.ఎస్.ఎ.) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో 50 వేల మంది తుపానుబాధితులకు సహాయం ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమం క్రింద తిరువిరాపల్లి, మదురై, తంజావూరు జిల్లాలలో 25 వేల మందికి, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో 25 వేల మందికి ఒక వారం రోజుల పాటు భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది.

భోజనాలతోబాటు, 12 వేల బ్లాంకెట్లు కూడా తుపాను బాధితులకు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమానికి రు. 4 లక్షలు వ్యయం కాగలదని అంచనా.

తెలంగాణా కళాశాల టీచర్ల నిర్ణయం

ఆంధ్రప్రదేశ్‌లోని తుపాను బాధితులకు ఒకరోజు సహాయం అందచెయ్యాలని తెలంగాణాలోని అన్ని కళాశాలల తరపున తెలంగాణా ప్రభుత్వకళాశాలల టీచర్లసంఘం నిర్ణయించింది.

సైఅసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ విజయప్రసాద్, అసోసియేట్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ సంతాపం వ్యక్తంచేశారు. అఖిలభారత కళాశాల ఉపాధ్యాయుల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు దేశ వ్యాపితంగా కళాశాల ఉపాధ్యాయులపద్ద నుండి విరాళాల సేకరణకు ఫెడరేషన్ ద్వారా ప్రయత్నిస్తానని చెప్పారు.

శ్రీ హాయ్ విజ్ఞప్తి

తమిళనాడు, ఆంధ్ర, పశ్చిమతీర ప్రాంతాల్లో తుపాను బాధితులకు ఆర్థికంగాను, మనుష్యుల రూపంలోను సహాయం అందచెయ్యవలసిందిగా భారత వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య అధ్యక్షునికి మాజీ అధ్యక్షునుగా శ్రీ టి. ఎ. హాయ్ విజ్ఞప్తి చేశారు

సుశిక్షితమయిన మరుతంపై తుపాను బాధితులు యిళ్ళు నిర్మించుకోవడానికి దేవిత వీరూ సంస్థ ఋణ సహాయం చెయ్యాలని పిలా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ కపాడియా విజ్ఞప్తి

తుపాను బాధితులకు అన్ని రూపాలలో తక్షణ సహాయం అందించి సకాలంలో ఆదుకోవలసిందిగా ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక ఫెడరేషన్ ఉపాధ్యక్షులు రాష్ట్రంలోని వాణిజ్య సంస్థలకు, దాతలచేశంలోని సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

టన్ను చెరుకు రు. 130: రవాణా ఛార్జీలు అదనం

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

హైద్రాబాదు, నవంబరు 24

చెరుకు దరను టన్నుకు రు. 130 గాను సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి తోడుగా రవాణ ఛార్జీల క్రింద టన్నుకు కనిష్టంగా రు. 5 మొదలుకొని గరిష్టంగా రు. 10 వరకు చెల్లించాలని యిది తక్షణమే అమలులోకి వస్తుందనియున్న చక్కెర పరిశ్రమ మంత్రి శ్రీ కె. బి. నరసప్ప యిక్కడ ప్రకటించారు.

ప్రభుత్వం చెరుకు దరలను ప్రకటించినందున ఫ్యాక్టరీలు నేడుగా చెరుకునుఆడించవచ్చునీ, తుపాను ప్రాంతంలోని చెరుకు చెడిపోకముందే ఫ్యాక్టరీలకు రైతులు చేరవేసే అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

చెరుకు ఆడించడం నిరాటంకంగాసాగించి రైతులను ఆదుకోవాలని ఫ్యాక్టరీలవారికి మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని పెద్ద పంచదార మిల్లులు తుపానుకు గురైన ప్రాంతాలలోనే వున్నాయని ఆయన అన్నారు.

రేడియో

శనివారం - నవంబరు 26
శక 1899 * * మార్గశిర 5

హైదరాబాదు - ఎ

ఉ॥ ప్రసారము-I

6.00 వందేమాతరం, 6.55 హైదరాబాద్‌జిల్లా సమాచార లేఖ, 7.45 చిత్రసీమ, 8.30 ఈవర నాగరాజు గానం 9.00 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము-II

11.45 చిత్రసీమ, 12.00 పర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్, 1.00 చిత్రసీమ, 2.10 లలిత సంగీతం, 3.00 ఉపన్యాస సమాప్తి.

సా॥ ప్రసారము-III

5.30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు 8.00 చిత్తగించవలెను, 8.15 సంగీత సాహిత్య సౌరభం, 8.45 గ్రామీణ సుధీర పరిశ్రమలు - రూపకం, 9.30 రేడియో సంగీత సమ్మేళనం, 11.10 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ ప్రసారము-I

5.55 వందేమాతరం, 6.55 హైదరాబాద్‌జిల్లా సమాచారలేఖ, 7.30 హిందీ పాఠం, 7.45 రంగస్థలి, 8.30 ఎన్. సి. ధనుపతి గానం, 9.00 ప్రసార సమాప్తి.

మ॥ ప్రసారము-II

12.00 పర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ 1.10 చిత్రలహరి, 2.10 లలిత సంగీతం, 2.30 ప్రసార సమాప్తి.

సా॥ ప్రసారము-III

5.30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు, 8.00 యువవాణి, 9.30 రేడియో సంగీత సమ్మేళనం, 11.10 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను

టెండరు నోటీసు

నెం. 11/సి.ఇ/77-78 తేదీ : 8-11-77

ఈ క్రిందివనులు చేయుటకు విడివిడిగా సీలుచేసిన టెండర్లు ఎ పి ఎస్ ఆర్. టి. సి. కి చెందిన ఆ యా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వారి కార్యాలయములలో ఈ క్రింద తెలియజేయబడిన తేదీలలో 14 00 గంటలవరకు అప్పగించ కాంట్రాక్టు పద్ధతిని ఆర్. టి. సి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. సి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి), రైల్వేలు, మున్సిపాలిటీలు మొదలగు కాంట్రాక్టర్లు కూడ టెండరు పెట్టవచ్చును. అయితే వారు కార్పొరేషనతో రిజిష్టర్ చేయించుకోవాలి. టెండర్లు స్వీకరించిన అదే రోజున 14 30 గంటలకు తెరువబడును. టెండరుదారుడు లేక టెండరుదారుని అధికారము పొందిన ప్రతినిధి హాజరు కావచ్చును.

వరుస నెం.	పని పేరు	మంజూరు పని విలువ (లక్షలలో)	ఇ. డి. యం. మొత్తం: టెండరుతోపాటు 1½% చొప్పున డి. డి.	ఇ. డి. యం. మొత్తం: అగ్రిమెంటు సమయంలో 1% చొప్పున	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంట్ల అరీదు	టెండరు స్వీకరించు తేది
1	2	3	4	5	6	7	8
1.	నల్లగొండ జిల్లా సూర్యాపేటలో ఆఫీసు బిల్డింగ్ నిర్మాణం	రు. 2.30	రు. 3450	రు. 2300	8 నెలలు	రు. పై. 105.00	12.12.77
2.	హైదరాబాదు జిల్లా తండూరులో ఆఫీసు బిల్డింగ్స్ నిర్మాణము	2.00	3000	2000	6 నెలలు	105 00	డిటో
3.	మహబూబ్‌నగర్ జిల్లా పరిగిలో ఆఫీసుల నిర్మాణము	1.70	2550	1700	6 నెలలు	52.50	డిటో
4.	గుంటూరుజిల్లాలో రహదారిప్రక్క షెల్టర్లు						
	ఎ) గుంటూరు - క్రొత్తపల్లి రోడ్డు వెంట 5 రహదారి ప్రక్క షెల్టర్ల నిర్మాణము (2 వ విలువ)	0.87	1305	870	3 నెలలు	52.50	డిటో
	బి) గుంటూరు - పొందుగల రోడ్డు వెంట 6 రహదారి షెల్టర్ల నిర్మాణము [2 వ విలువ]	1.04	1560	1040	3 నెలలు	52.50	డిటో
5.	గుంటూరు జిల్లా తుళ్లూరులో బస్ స్టేషన్ నిర్మాణము	2.00	3000	2000	6 నెలలు	105.00	డిటో
6.	విశాఖపట్నం జిల్లా యలమంచిలిలో బస్‌స్టేషన్ నిర్మాణము [2 వ విలువ]	4.76	7140	4760	8 నెలలు	105.00	డిటో
7.	పశ్చిమగోదావరి జిల్లా కోటిపల్లిలో బస్‌డిపో నిర్మాణము.	10.50	15750	10500	9 నెలలు	150.00	డిటో
8.	తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంలో బస్ స్టేషన్ నిర్మాణం	6.00	9000	6000	8 నెలలు	డిటో	డిటో
9.	తూర్పుగోదావరిజిల్లా పిఠాపురంలో బస్‌స్టేషన్ నిర్మాణం	5.60	8400	5600	8 నెలలు	డిటో	డిటో
10.	తూర్పు గోదావరిజిల్లా పామర్రు కోటలో బస్ స్టేషన్ నిర్మాణము	6.00	9000	6000	8 నెలలు	డిటో	డిటో
11.	తూర్పుగోదావరిజిల్లా గోకవరంలో బస్ స్టేషన్ నిర్మాణము	3.80	5700	3800	6 నెలలు	డిటో	డిటో

1. టెండరు డాక్యుమెంట్ల నక్షలు కొరకు ఆ యా ఎ పి ఎస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పేర స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా ఏ బ్రాంచిమీద నయినా టెండరు డాక్యుమెంట్ల అరీదును బ్యాంకు డ్రాఫ్టుగా తీసి ఈ క్రింద తెలియజేయబడిన తేదీలగాని అ లోపునగాని చేయునట్లు పంపాలి. ఈ క్రింది తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు టెండరు డాక్యుమెంట్లు స్వయంగాగాని లేదా వారిచే అధికారం పొందిన ఏజంట్ల ద్వారాగాని లేక పోస్టల్ ఛార్జీల క్రింద అదనంగా రు. 2.50 చెల్లించి పోస్టులో అరిగే ఆలస్యానికి టెండరుదారు బాధ్యతపై పోస్టుద్వారా పొందవచ్చును.

2. టెండరు డాక్యుమెంట్ల అరీదు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు.

3. అక్షరపైన ఉన్న వసులకు విరుద్ధంగులయిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఇ యం. డి. మండి మినహాయింపుకలదు.

4. ఎట్టి కారణము తెలపకనే ఏ ఒక్క టెండరునయినా సాక్షికంగా లేక పూర్తిగా నిరాకరించు అధికారము ఎ పి ఎస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కలదు.

5. టెండరుదారులు ఇన్‌కం టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటు టెండరుకు జతపరచి పంపాలి.

6. ఆ యా పనులకు సంబంధించిన ప్లాన